



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సోమవారం, 25 ఆగస్టు 2025

అనంతపురం
శ్రీ సత్యసాయి

పేజీలు 13

## ధర్మవరంలో బరితెగించిన తెలుగు తమ్ముళ్లు

- టిడిపిలో ప్రధాన నాయకుని పేరు చెప్పుకొని కబ్జాల పర్వం
- 25వ వార్డులో చోటా టీడీపీ నాయకుడు కీలక పాత్ర
- ఒకవైపు స్థలాలు కాజేస్తూనే.... మరోవైపు వైసీపీ బీజేపీ అక్రమాలపై ఆరా
- ప్రభుత్వ, రిజర్వ్ స్థలాలను నింపాదిగా దోచేస్తున్న వైనం

**రూ. కోట్ల విలువైన స్థలాలు హాంఫట్**

# రిజర్వ్ స్థలాలే కదా.. వేసేయ్ పాగా..

"అవినీతి అక్రమాలు భూ దోపిడీ కబ్జాలలో వైసీపీ నాయకులకు మేము ఏమాత్రం తీసిపోమని నిరూపిస్తున్నారు తెలుగుదేశం పార్టీ తమ్ముళ్లు. ఒకవైపు వైసీపీ అక్రమాలను బయటపెడుతున్నట్లు నటిస్తూనే... నింపాదిగా కబ్జాల పర్వానికి తెర లేపుతున్నారు. ఖాళీగా ఉండే ప్రభుత్వ స్థలాలు, ప్రభుత్వ అభివృద్ధి ప్రయోజనాల కోసమే ఏర్పాటు చేసుకున్న స్థలాలు కనిపిస్తే చాలు తమ పిత్రార్జితంగా వచ్చిన స్థలాలుగా భావించినట్లు ఉంది. అనుకున్నదే తడవు దర్జాగా కబ్జా చేసేస్తున్నారు. ఎవరైనా ఇదే మన పరిస్థితి బాబు చెప్పాడు.. మేము పాటిస్తున్నాం.. ఎవరైనా నోరు మెదిపితే.. పోలీసులు మా చేతిలో ఉన్నారు..

శ్రీసత్యసాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్

మిగతా 3లో





అక్రమ కేసులు బనాయిస్తామని భయపెడుతుండడంతో ఏమి చేయలేని పరిస్థితి పలువురి వంతైంది. ఈ అవినీతి అక్రమాలు , కబ్జాల బాగోతం ధర్మవరం పట్టణంలోని 25 వ వార్డులో నిత్యం చోటుచేసుకుంటోంది. తమ స్వార్థం కోసం నీతి నిజాయితీగా వ్యవహరించే ప్రధాన నాయకులు చెప్పుకొని పాల్గొని 25వ వార్డులోని ఓ చోటా నాయకుని కబ్జాల బాగోతమీది.



హెూటల్‌కి వచ్చే కస్టమర్లను దోచుకుంటున్న

# అరబిక్ హెూటల్ యాజమాన్యం

- కస్టమర్లు తిని వదిలేసిన మటన్, చికెన్ ముక్కలను మళ్లీ వడ్డిస్తున్న హెూటల్ యజమాన్యం
- హెూటల్ నందు శుభ్రత ను గాలికి వదిలేసిన వైనం
- కాల పరిమితి ముగిసిన మసాలాల వినియోగం
- మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ తనిఖీలు బట్టబయలు
- అరబిక్ హెూటలను సీజ్ చేసిన మున్సిపల్ కమిషనర్

కదిరి,మేజర్ న్యూస్ : కుటుంబ సభ్యులతో కలిసి మంచి వాతావ రణంలో కాసింత భోజ నం చేద్దామని వచ్చిన కస్టమర్లను క్యాష్ చేసుకొని నాసిరికం చికెన్ బిర్యాని, మటన్ బిర్యానీ వడ్డిస్తున్న విషయాన్ని పట్టణ వాసులు మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. ప్రజల నుంచి చాలా కాలంగా అర బిక్ హెూటల్ యాజ మాన్యంపై ఫిర్యాదులు వస్తుండగా ఆదివారం మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, అధికారులతో కలిసి ఆకస్మికంగా అరబిక్ హెూటల్ ను తనిఖీ చేశారు. హెూటల్‌లోని

మిగతా 3లో



# రెవెన్యూ అధికారుల మాయజాలం..

గత ప్రభుత్వంలో చేపట్టిన భూముల రీ సర్వే ఆ దళిత రైతు పాలిట శాపంగా మారడం.. రెవెన్యూ అధికారులు తమ మాయాజాలం ప్రదర్శించి దళిత రైతు భూమిని వైఎస్ఆర్సిపి మాజీ సర్పంచ్ వెంగ ముని, సహచరుడు శేషా చలపతి వన్‌బిలోకి ఎక్కించేశారు. దాదాపుగా రెండు సంవత్సరాలుగా ఆ దళిత రైతు తాసిల్దార్ కార్యాలయం, సర్వేయర్ల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్న వైనం శ్రీ సత్యసాయి జిల్లా, ముదిగుబ్బ మండలం తప్పటవారిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది.

- దళితుడి భూమిని వైసిపి మాజీ సర్పంచ్ వన్ బి లోకి ఎక్కించిన రెవెన్యూ అధికారులు
- దాదాపు రెండు సంవత్సరాలుగా పోరాడుతున్న దళిత రైతు
- ముడుపులిస్తే ఎవరి భూమి నైనా మరొకరికి ఎక్కిం చేస్తారా !!!
- తప్పటివారిపల్లి లో భూ కబ్జాలు.. ఆక్రమణల దారులకు వంతా పాడుతున్న రెవెన్యూ అధికారులు
- జిల్లా కలెక్టర్ న్యాయం చేయాలని కోరుతున్న రైతు




శ్రీ సత్యసాయి జిల్లా, బ్యూరో మేజర్ న్యూస్

**వివరాల్లోకి వెళితే..**

తప్పెటవారి పల్లి గ్రామానికి చెందిన దళిత రైతు ఐజయ్య కు సర్వే నెంబర్ 256-ఎ (అనువంశం) కింద 4.76 సెంట్లు భూమి సంక్రమిం చింది. ఈ భూమిలో ప్రస్తుతం 3.70 సెంట్లు భూమిని మాజీ సర్పం చ్ వెంగముని తన వన్ బిలో ఎక్కించేసు కున్నాడు.

మిగతా 02 ▸▸




# కదలరు.. వదలరు..

## డ్వామాను చెర పట్టిన ఆ 18 మంది..

- డిప్యూటేషన్ల పేరిట అనంత కేంద్ర కార్యాలయంలోనే తిష్ట...
- సెంట్రలైజేషన్ అయిన అవినీతి.. మండలాల నుండి నెలవారి మామూళ్లు..అంతకుమించి వసూళ్లు..
- అందరిపై అజమాయిషి చేస్తున్న ఆ లేడీ బాస్...
- పవన్ శాఖలో అవినీతి పరు(గు)లకు అడ్డుకట్ట పడినా..?

మిగతా 4లో

"అనంతపురం డ్వామా కార్యాలయంలో ఆ లేడీ బాస్ అంటే అందరికీ హడల్. పిడి ఎవరొచ్చినా ఆమె పెత్తనం మాత్రం తగ్గడం లేదు. హెచ్ఆర్ సెక్షన్లో ఏళ్ల తరబడి తిష్ట వేసిన ఆమె ఎంతమంది డిప్యూటేషన్ లపై ఇక్కడ ఉండేలా చక్రం తిప్పుతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. మరి ఆ లేడీ బాస్ కథ కథమిషి మరో కథనంలో పాఠకుల ముందుకు తీసుకొస్తాం..."

## జిల్లాలో 4వ ర్యాంక్ సాధించిన హమాలి కొడుకు

### అనిల్‌ను సన్మానించిన సిఐటియూ నాయకులు



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలో పార్వతినగర్ కు చెందిన సివిల్ సప్లై హమాలీ గోవింద్ కుమారుడు కె అనిల్ కుమార్ స్కూల్ అసిస్టెంట్ లో జిల్లాలో 4వ ర్యాంక్ సాధించాడు. 87.5 మార్కులతో ఉత్తీర్ణత సాధించాడు. తల్లితండ్రులు గోవింద్, రామంజినమ్మ కష్టాలను చూసి వారు చేస్తున్న కష్టాన్ని ఎలాగైనా తీర్చాలని కష్టపడి ఉద్యోగం సాధించానని అనిల్ తెలిపాడు. తల్లితండ్రులు కష్టాన్ని చూసి కష్టపడి చదివి ఉద్యోగాన్ని సాధించినందుకు సిఐటియూ జిల్లా అధ్యక్షురాలు నాగమణి, సివిల్ సప్లై హమాలీ యూనియన్ గౌరవాధ్యక్షుడు ఆర్.వి నాయుడు, సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి అచ్యుత్ ప్రసాద్ అనిల్ ను సన్మానించారు.

## వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

### పెద్ద పెద్ద సౌండ్ లతో లౌడ్ స్పీకర్లు పెట్టరాదు

### అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు

### వినాయక చవితి నిర్వాహకులకు సూచనలు - ఎస్సై నరేంద్ర కుమార్



బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : మండల కేంద్రం నందు శనివారం బ్రహ్మసముద్రం ఎస్సై నరేంద్ర కుమార్ సూర్య మేజర్ న్యూస్ తో వినాయక చవితి ఉత్సవాల గురించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలలో వినాయక చవితి ఉత్సవాలు ఏర్పాట్లు ఆరంభం అవుతున్నాయని వాడవాడల మంటపాలు నెలకొల్పే విధానాలు మొదలవుతున్న నేపథ్యంలో ఎస్సై నరేంద్ర కుమార్ విస్తృతస్థాయిలో పల్లెల్లో పర్యటించి చవితికి సింగిల్ విండో అనుమతి ( ఒకేసారి ఉమ్మడిగా ప్రభుత్వ శాఖల అనుమతులు ) పై అవగాహన కల్పిస్తున్న తీరులో అనుమతులు నిబంధనలు పాటించాలని ఆయన పేర్కొన్నారు. సింగిల్ విండో విధానం అమలు పంచాయతీ పోలీస్ రెవెన్యూ అగ్నిమాపక విద్యుత్ శాఖల ద్వారా అనుమతులు ఒకేసారి తీసుకునేలా సింగిల్ విండో విధానం అమల్లో ఉందని ఈ విభాగంలో ఉదయం 10 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు అధికారులు అందుబాటులో ఉంటారని ఆయా ప్రభుత్వ శాఖలలో అనుమతులు (ఎన్ ఓ సి ) మంజూరు చేయించుకోవలసి ఉంటుందని అన్నారు. 5 అడుగుల మట్టి ప్రతిమలను పూజించాలని, ప్రధాన రహదారులలో కూడలిలో మంటపాలు ఏర్పాటు చేయకూడదని, వర్షాల కారణంగా మంటపాలలో నాణ్యత పాటించాలని, ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే పరిమిత సౌండ్ తో లౌడ్ స్పీకర్లు వినియోగించాలని, విద్యాసంస్థలు ఆసుపత్రులు పరిసర ప్రాంతాలలో ఉత్సవాలు నిర్వహించకూడదని, ప్రమాదకర విద్యుత్ వ్యవస్థ ఏర్పాటైన చోట విద్యుత్ శాఖ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, ఏదైనా అగ్ని ప్రమాదాలు చోటు చేసుకున్న లేకున్నా కచ్చితంగా కమిటీ సభ్యులు ఉత్సవ మంటపాల వద్ద ఉండాలని సూచించారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆన్లైన్లో ఏకరూప విధానం (సింగిల్ విండో విధానం)పై వివరించారు 24 గంటల్లో ప్రభుత్వం వినాయక చవితి ఉత్సవాల నిర్వహణ అనుమతులు సులభతరం చేసిన క్రమంలో కాస్త అవగాహన పెంచుకొని అనుమతులు పొందాలని సూచించారు.

## కొత్త బార్ పాలసీ పై అవగాహన



తాడిపత్రి, మేజర్ న్యూస్: పట్టణంలోని 4 కొత్త బార్లకు ప్రభుత్వం మంజూరు చేసిందని జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య తెలిపారు. తాడిపత్రి ఎక్సైజ్ కార్యాలయంలో ఆదివారం 2025సం, కొత్త బార్ పాలసీ పై బార్ నిర్వహణకు చెల్లించాల్సిన చలనాల పై అవగాహన కల్పించారు. అలాగే దరఖాస్తులకు ఆగస్టు 26 చివరి తేదీ అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి , రామ్మోహన్ రెడ్డి, ఎక్సైజ్ సీఐ గడ్డం నాయుడు పాల్గొన్నారు.

## రెవెన్యూ అధికారుల మాయాజాలం...

▸▸ మొదటి పేజీ తరువాయి

దళిత రైతు ఐజయ్య అన్న కుమా రులు వారి అవసరాల కోసం సర్వే నంబర్ లోని భూమిని మాజీ సర్పంచ్ కొనుగోలు చేసి, ఆపై ఐజయ్య భూమిని సైతం ఆక్ర మించుకున్నారు. ఇంతటితో ఆగకుండా ఆ సర్వే నెంబర్ లోని భూమంతా తమదేనం టూ ఏకంగా తాసిల్దార్ కార్యా లయంలో రెవెన్యూ అధికారు లతో కుమ్మక్కై తన పేరిట వన్ బి లో నమోదు చేయించు కున్నారు. ఈ విష యాన్ని తెలుసుకున్న రైతు ఐజయ్య తన భూమిని మాజీ సర్పంచ్ వెంగముని, సహచరుడు శేషాచ లపతిల పేరిట వారి వన్ బి లో నమోదు చేయడంపై తాసిల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో తాసిల్దార్ భూమిని సర్వే చేయించుకోవాలని చెప్పాడన్నారు. తాసిల్దార్ సూచన మేరకు తన భూమిని సర్వే చేసి హద్దులు గుర్తించాలని చలానా సైతం తీశాడు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఐదు సార్లు చలానాలు కూడా కట్టినా సర్వే చేపట్ట లేదని వాపోయారు. చివరకు డిఐ మురళీ కృష్ణ ఆధ్వర్యంలో మండల సర్వేయర్ శివ నాయక్, సచి వాలయ సర్వేయర్ భారతి, వీఆర్వోలు పవన్ సర్వే పేరిట వచ్చి తన భార్య, కుమారుడు, కుమార్తె చేత తెల్ల కాగితంపై సంతకాలు చేయించు కొని వెళ్లారని ఆవేదన చెందాడు. తాము సర్వే చేశామని, ఆ భూమిపై మీకు హక్కు లేదని ఉన్నతాధి కారులకు సైతం నివేదించారని వాపో యారు. 256-%ూ% సర్వే నెంబర్ లోని భూమి తనకు తాత ముత్తా తల నుండి సంక్రమించిన ఆస్తి అని , ఆస్తికి సంబంధించిన స్టాంపులు, ఈసీ లు తన వద్ద ఉన్నాయని తెలిపారు. తన భూమి ని ఇలా మాజీ సర్పం చ్ పేరిట వన్ బి లో నమోదు చేయడం పై పలు దపాలు జిల్లా అధికారులకు సైతం తీసుకుపోయినట్లు తెలిపారు. అయినా ఇంతవరకు అధికా రులు న్యాయం చేయ లేదని ఆవేదం చెందారు.

### రెవెన్యూ అధికా రులకు ముడుపు లిస్తే మరొకరు పేరుతో ఆన్లైన్లో రెడీ

ప్రభుత్వం రైతుల భూ సమస్యలు పరిష్క రించాలని ప్రత్యేకంగా గ్రామసభలు




ఏర్పాటు చేసి పరిష్కరించాలని ఆదేశిస్తే.. మండలంలో పనిచేస్తున్న రెవెన్యూ అధికారులు.. ముడుపులకు కక్కుర్తి పడి ఒకరి పేరిట ఉన్న భూమిని.. ఆన్లైన్లో మరొకరు పేరిట ఎక్కిం చడం వారికి రివాజుగా మారింది. రెవెన్యూ అధికారులు మాయా జాలం కారణంగా గ్రామాల్లోని రైతులు భూ సమస్యలతో నలిగిపోతున్నారు. అయినా కూడా అధికారులకు ఏమీ పట్టదు వారికి కావాల్సిందల్లా కాసులేనేమో నని అంటూ బాధితులు ఆవేదనంగా ఉంది.

### తప్పెట వారి పల్లిలో భూకబ్జాలకు

తప్పెటవారిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తోపాటు కొందరు బడా నాయకులు పేదల భూముల దౌర్జన్యంగా ఆక్రమించు కోవడం, ప్రయత్నిస్తే రెవెన్యూ అధికారులకు ముడు పులిచ్చి వారి పేరిట ఆన్లైన్లో తమ పేరు పై నమోదు చేయించు కోవడం జరుగుతోం దని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇందుకు స్థానికంగా ఉన్న వీఆర్వో, సర్వేయర్లు వంతా పాడుతున్నారంటూ ఆరోపణలు ఓ కొల్లలుగా వినిపిస్తు న్నాయి.

### కలెక్టర్ తనకు న్యాయం చేయాలని కోరుతున్న రైతు ఐజయ్య

తన భూమిని మాజీ సర్పంచ్ వెంగమని అన్యాయంగా తన వన్ బి లో ఎక్కించుకున్నాడని, తనకు న్యాయం చేయాలని ముది గుబ్బ తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న ప్రయో జనం లేకపోయిందని.. జిల్లా కలెక్టర్ అయినా తనకు న్యాయం చేయాలని బాధిత రైతు ఐజయ్య వేడుకుంటున్నారు.

## వాహనాల తనిఖీలో 520 హైవర్డ్స్ చీర్స్ విస్కీ 90ఎంఎల్ కర్నాటక టెట్రా ప్యాకెట్లు స్వాధీనం




శెట్టూరు, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం రూరల్ సర్కిల్ సీఐ, శెట్టూరు ఎస్సై తన సిబ్బందితో కలిసి బొచ్చుపల్లి క్రాస్ వద్ద ఉదయం 7.00 గంటల సమయంలో వచ్చిపోయే వాహనాలను తనిఖీ చేస్తుండగా కొద్ది దూరంలో ఒక వ్యక్తి సుజిత్ సుజుకి యాక్సెస్ స్కూటీ నందు ఒక ప్లాస్టిక్ సంచి పెట్టుకొని వస్తుండగా వెహికల్ చెక్ చేస్తున్న పోలీసులను చూసి స్కూటీని, ప్లాస్టిక్ సంచిని వదిలి పెట్టి పారిపోయాడు. పోలీసులకు అనుమానం వచ్చి అతడిని వెంబండించినప్పటికి పోలీసులకు దొరకకుండా పారిపోవడం జరిగింది. అయితే సదరు ప్లాస్టిక్ సంచిని పరిశీలించగా అందులో 520 హే వాట్స్ చీట్స్ విస్కీ 90 ఎంఎల్ కర్నాటక టెట్రా పాకెట్లు ఉన్నాయని, మోటార్ సైకిల్ ని పరిశీలించగా అది సుజుకి యాక్సెస్ 125గా ఉండి దాని రిజిస్ట్రేషన్ నెంబర్ కెఏ03హెచ్జెడ్9324 గా ఉంది. ఈ విధంగా ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా కర్నాటక నుండి మద్యం తరలించడం నేరము అయినందున అతను పోలీసులను చేసి పారిపోవడం జరిగింది. అందుకు అక్కడ వదిలి పోయిన 520 హైవర్డ్స్ చీర్స్ విస్కీ 90 ఎంఎల్ కర్నాటక మద్యం టెట్రా పాకెట్లను(46.80 లీటర్లు)మరియు నేరవాహనమైన సుజుకి యాక్సెస్ 125 బిఎస్ ఓ.కెఏ03హెచ్జెడ్9324 ను ముందు చర్యల నిమిత్తము ఎస్సై తన స్వాదినములోకి తీసుకుని కేసు నమోదు చేయడమైనది.

## ఎక్కడపడితే అక్కడ పశువులు... ఇంకెన్నాళ్లు ట్రాఫిక్ కష్టాలు

### - భయం భయంగా ప్రజలు - పట్టించుకోని అధికారులు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణంలోని ప్రధాన కూడలల్లో పశువులు ఎక్కడపడితే అక్కడ తిష్ట వేస్తున్నాయి. దీంతో ప్రజలు, వాహనదారులు రాకపోకలకు తీవ్రమైన అవస్థలు ఎదుర్కొంటున్నారు. స్థానిక కవిత హోటల్, గడియార స్తంభం, చర్చి సర్కిల్, పాత బస్టాండ్ తదితర ప్రాంతాల్లో పశువులు విచ్చలవిడిగా సంచరిస్తున్నాయి. ఉదయాన్నే రోడ్లమీదకు చేరిన పశువులు రాత్రి సమయం వరకు ప్రధాన కూడళ్ళు వదిలి వెళ్లడం లేదు. అకస్మాత్తుగా రోడ్లపై ఒకదానికొకటి గొడవపడి పోట్లాడుతున్నాయి. ప్రజలు, వాహనదారులపై దూసుకు రావడంతో వారు భయంతో పరుగులు తీసే పరిస్థితులు నెలకొన్నాయి. వీటి వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురై గాయాలతో ఆసుపత్రికి వెళ్లిన సందర్భాలు చాలా ఉన్నాయి. పశువుల యజమానులు వాటిని బయటికి వదలకుండా చర్యలు చేపట్టడంలో పంచాయతీ అధికారులు విఫలమవుతున్నారు. పశువుల యజమానులకు ఎన్నోసార్లు అధికారులు హెచ్చరిక ఉత్తర్వులు జారీచేసిన వారిలో మార్పు రావడం లేదు. పశువులను పంచాయతీ కార్యాలయంలో బందీ ఖానా చేసి వాటిపై జరిమానా విధించిన సందర్భాలు లేకపోలేదు. పశువులు రోడ్లపై వదలకుండా వాటి యజమానులపై పంచాయతీ అధికారులు ఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

## మట్టి వినాయకుడిని పూజిద్దాం..

### వైసీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా కార్యదర్శి బోనాసి అనిల్ గౌడ్

### 26న 50 డివిజన్లో మట్టి వినాయకులు పంపిణీ



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : మట్టి ప్రతిమల్కెన గణనాథులను పూజించి.. పర్యావరణాన్ని కాపాడుకుందామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధం ట్రేడ్ యూనియన్ జిల్లా కార్యదర్శి బోనాసి అనిల్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈనెల 27వ తేదీన వినాయక చవితి పండుగను పురస్కరించుకుని 26వ తేదీన ఉదయం 11 గంటలకు నగరంలోని 50వ డివిజన్ పరిధిలోని మొదటిరోడ్డు రొద్దం సర్కిల్‌లో (ఎన్ మార్క్స్ సమీపాన) ఉచితంగా వినాయక మట్టి ప్రతిమలను అందజేస్తున్నట్లు బోనాసి అనిల్ గౌడ్ తెలిపారు. కావున భక్తులు విరివిగా పాల్గొని మట్టి ప్రతిమలను తీసుకెళ్లాలని కోరారు. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని భక్తులు కూడా మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని విజ్ఞప్తి చేశారు.

## ఏకగ్రీవంగా టిడిపి గ్రామ కమిటీలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని గుండ్లపల్లి, శ్రీరంగాపురం, నక్కలపల్లి గ్రామాలకు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ గ్రామ కమిటీలను టిడిపి మండల కన్వీనర్ ప్రసాద్, జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, టిడిపి నాయకులు తగ్గుపర్తి రాధాకృష్ణ, రామ్మోహన్ చౌదరి సురేష్ వీరి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది, గుండ్లపల్లి గ్రామానికి టిడిపి గ్రామ అధ్యక్షులు పోతూరి నాగార్జున, ప్రధాన కార్యదర్శిగా గోవింద్ యాదవ్, శ్రీరంగాపురం గ్రామ కమిటీ అధ్యక్షులుగా బూదవర్తి తిప్పయ్య, ప్రధాన కార్యదర్శిగా శ్రీరంగాపురం హాజీపీరా, నక్కలపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులుగా చెన్నకేశవరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చాకలి పెద్దన్న వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో పదవులు ఇచ్చిన సీఎం చంద్రబాబుకు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు మండల నాయకులకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు.




# రిజర్వు స్థలాలే కదా... వేసేయ్ పాగా...

▸▸ మొదటి పేజీ తరువాయి

### కబ్జాల పర్వంలో ఆరితేరిన తెలుగు తమ్ముళ్లు...

మేమంతా నీతిమంతులం... మేము అధికారంలోకి వస్తే... వైసిపి అవినీతి అక్రమాల బోగోతాన్ని బయటకు తీసి.. అర్హులకు పంచి పెడతామని ప్రగల్బాలు పలికిన తెలుగు తమ్ముళ్లు.. అధికారంలోకి రాగానే... అవినీతి అక్రమాల్లో వైసీపీ నీ మించిపోతున్నారు. ఖాళీ స్థలాలు కనిపిస్తే చాలు చడీ చప్పుడు కాకుండా దోసెయ్యడమే పరమావధిగా పెట్టుకున్నట్లు ఉంది. ధర్మవరం పట్టణంలోని 25 వ వార్డులో 650,649 సర్వే నెంబర్ లో ప్రభుత్వ స్థలాలు భూములు భారీగా ఉన్నాయి. ప్రస్తుతం ఈ స్థలాల విలువ రూ 100 కోట్లకు పైగానే ఉంటాయి. ఇందులో విడతల వారీగా దోచేయడానికి పన్నాగం పన్ని సక్సెస్ అవుతున్నారు.

### వ్యవసాయ గిడ్డంగి వద్ద రిజర్వ్ స్థలం హాంపట్....

పట్టణంలోని చెన్నకేశవపురం వద్ద 650 సర్వే నెంబర్లు ప్రభుత్వం వ్యవసాయ గిడ్డంగిని ఏర్పాటు చేసింది. ఆ గిడ్డంగి చుట్టూ వివిధ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల కోసం దాదాపు 15 సెంట్లు వరకు రిజర్వు స్థలాన్ని కేటాయించారు. ఇక్కడ సెంటు రూ.10 లక్షలు పైగా ధర పలుకుతోంది. ఆ స్థలంపై అదే వార్డుకు చెందిన ఓ చోట నాయకునీ కన్నుపడింది. అంతే గంటల్లోనే రూ. ఒకటిన్నర కోటి విలువ చేసే ఆ స్థలాన్ని కబ్జా చేసి ఏకంగా నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. ఇంకా ఆశ తీరని ఆ చోట టిడిపి నాయకుడు 649 సర్వే నెంబర్లు కూడా కబ్జా చేయడానికి ఇప్పటికే రెవిన్యూ అధికారుల పైన తీవ్ర ఒత్తిడి తీసుకొస్తున్నట్లు విశ్వసినీయ సమాచారం.

### టిడిపి ప్రధాన నాయకులు పేరు చెప్పుకుంటూ బరితెగింపు...

ధర్మవరంలో మంచి భవిష్యత్తును కల్పించుకొని నియోజకవర్గ ప్రజలకు ఆదర్శంగా ఉండాలని టిడిపి ప్రధాన నాయకుడు పరితపిస్తుంటే.. టిడిపిలో కొందరు చోటా నాయకులు మాత్రం.. ఆయన భవిష్యత్తుకు మంట కలిపే కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారన్న విమర్శలు ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. కబ్జాకు ముందు తర్వాత ఆ నాయకుని పేరే నిత్యం ఉచ్చరిస్తూ స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు. ప్రభుత్వ స్థలాలు, రిజర్వు స్థలాలు ఎక్కడున్నా పార్టీ కోసం పని చేసిన వారికి ఇవ్వండని ఆ బాబు భరోసా ఇచ్చారని అందుకే ఈ స్థలాలన్నీ తామే తీసేసుకుంటున్నామని  బాహాటంగా వ్యక్తం చేస్తున్నారు. పోనీలే అనుకుని ఎవరెవరు క్లారిటీ వేసుకున్నారు ఆరా తీస్తే అంత ఆ చోటా నాయకుడు తో పాటు ఆయనతో చట్టపట్టలేసుకుని తిరిగే మరో ఇద్దరు ముగ్గురు నాయకులు కనుసన్నల్లో వారి అనుచరుల జోబుల్లోకి పట్టాలన్నీ వెళ్ళిపోతున్నాయని విమర్శలు టిడిపి వర్గాల నుంచే వ్యక్తం కావడం  గమనార్హం.

### వైసిపి, బిజెపి పై నిందలు వేస్తూనే....

గత ప్రభుత్వంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత బిజెపి  కబ్జాలకు పాల్పడుతోందని విమర్శించిన టీడీపీ నాయకులే.... గురివింద విత్తనం కింద నలుపు కనపడదన్నట్లు భూకబ్జాలకు పాల్పడుతుండటం పలువురిని విస్మయానికి గురిచేస్తుంది. ఇక్కడ టిడిపి నాయకులు కొత్త అవతారానికి తెర తీశారు. వైసిపి, బిజెపిలను అబాండాలు వేస్తూనే వారిపై నిత్యం బురద చల్లుతూ వారిని మారు మాట్లాడనీయకుండా కబ్జాలకు పాల్పడుతుండడం పలువురి నీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇప్పటికైనా ప్రధాన నాయకుడు టిడిపిలో చోటా నాయకుల పై చర్యలు తీసుకోకపోతే ప్రజల నుంచి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని పలువురు హెచ్చరిస్తున్నారు.




# హొటల్‌కి వచ్చే కస్టమర్లను దోచుకుంటున్న అరబిక్ హొటల్ యాజమాన్యం

▸▸ మొదటి పేజీ తరువాయి

వంటశాల  అపరిశు భ్రత వాతా వరణం నెలకొంది. హొటల్ లోని ఫ్రిజ్లో ఎక్కువ రోజులు నిల్వ మటన్, చికెన్ కు  పురుగులు పట్టిన విషయాన్ని మున్సిపల్ కమిషనర్ గమనించారు. అంతే కాకుండా హొటల్కు వచ్చే కస్టమర్లకు తిని పడేసిన చికెన్ మటన్ ముక్కలను మళ్లీ ఇతర కస్టమర్లకు హొటల్ నిర్వాహకుడు వడ్డిస్తున్నట్లు  కమి షనర్ తెలిపారు. అంతేకాకుండా కాల పరిమితి ముగిసిన మసాలా పొడిలను వేస్తూ వంటలు చేస్తున్నట్లు తెలిసింది. అంతే కాకుండా  కస్ట మర్ల నుండి అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారు. పట్టణ వాసులు ఫోన్ చేసి ఆర్డర్ పెడితే  దానికి అదనంగా మళ్ళీ డబ్బులు వసూలు చేస్తున్నట్లు  పట్టణ వాసులు ఆరోపిస్తు న్నారు. హొటల్ అంతా అపరిశుభ్రత ఉండడంతో మున్సిపల్ కమిషనర్ నిర్వాహకుడి పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి నాసిరకం భోజనం తినడం వల్ల ప్రజల ఆరోగ్యం ఏం కావా లంటూ హొటల్ నిర్వాహకులపై మండి పడ్డారు. అనంతరం అరబిక్ హొటల్ ను మున్సిపల్ కమిషనర్ సీజ్ చేశారు. పట్టణంలోని హొటల్లు రెస్టారెంట్లు ఇక విస్తృతంగా తనిఖీలు చేపడతానని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. అపరిశుభ్రత, హొటలలో నాసిరకం భోజనం వడ్డిస్తున్నట్లు తమ దృష్టికి వస్తే హొటల్ నిర్వాహకులపై చర్ల తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ హెచ్చరించారు.

## డీలర్ నాగేంద్రకు మండల డీలర్ల ఆర్థిక సహాయం



కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండలంలోని మంద గ్రామం డీలర్ షాప్ నంబర్ 1234011నాగేంద్ర గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న నాగేంద్ర విషయం తెలుసుకుని డీలర్ల మండల అధ్యక్షుడు రఫీ మండల డీలర్లు అందరూ కలిసి మాట్లాడుకుని మన మిత్రుడు నాగేంద్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడని శనివారం మానవత దృక్పకల్పంతో డీలర్ నాగేంద్రకు రూ.20600ల ఆర్థిక సహాయం అందించి నీ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని మండల అధ్యక్షుడు రఫీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ బాలకిషన్, సిఎస్ డిటి రాజశేఖర్, కంబదూరు మండల అధ్యక్షుడు రఫీ, ఉపాధ్యక్షుడు మారుతి, మండల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు డ్రైనేజీ లేక ఎక్కడ నీరు అక్కడే



కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండలంలోని ఒంటా రెడ్డిపల్లి గ్రామంలో కమ్యూనిటీ భవనం ఎదురుగా మురికి నీరు ఏరులై పారుతున్నది. గ్రామంలో ఇంటి చుట్టు ప్రక్కల ఉన్న ప్రజలు బాత్రూం నీరు, మురుకు నీరు, బట్టలు ఉతకడం, పాత్రలు కడగడం మురికి నీరు రోడ్డుపై విచ్చలవిడిగా పోస్తున్నారు. మురికి నీరు పోవడానికే నా రోడ్లు వేసింది, ప్రజలు తిరగడానికి రస్తా కోసమా అని అడిగితే అడిగిన వాళ్లపై అనేకసార్లు గొడవలు కూడా జరిగాయి. ఇంతకు మునుపు రాజేష్ ఎస్ఐ గా ఉన్నప్పుడు పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు కూడా చేశారు కానీ ప్రజలు మురుకీ నీరు పోసేది మానుకోలేదు. రోడ్డుపై పోవడం వల్ల అనేక రోగాలకు గురవుతున్న రోడ్డుకు ఇరువైపులా ఉన్న ప్రజలు కనీసం అన్నం తినాలన్నా కూడా దుర్వాసన వెదజల్లుతుందని పలువురు వాపోతున్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం లేదని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆ గ్రామస్తులు కోరుతున్నారు.

## ఎస్జిటి డీఎస్సీ ఫలితాల్లో ఉత్తమ ర్యాంక్ సాధించిన బోయ వీణ



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : ఇటీవల విడుదల చేసిన 2025 డీఎస్సీ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకు సాధించి ఎస్జిటి ఉపాధ్యాయురాలుగా ఉద్యోగం సాధించిన బోయ వీణ అనే మహిళ ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మోడల్ డీఎస్సిలోనే టాపర్ గా నిలిచింది. సుమారుగా గత 3 నెలల క్రితం ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ నుండి ఆమె అందుకున్న ప్రోత్సాహక నగదును, పేదలకు వినియోగించాలని తిరిగి వెనకి ఇచ్చి గొప్ప మనసును చాటుకున్నారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో అటెండర్ గా పనిచేస్తున్న నరసింహులు కుమార్తె వీణ 86.30 మార్క్ లు తెచ్చుకుని 48 ర్యాంక్ సాధించి అటు తల్లితండ్రులకు, ఇటు మన ప్రాంతానికి మంచి పేరు తేవడం గర్వకారణం. అక్షరాలు నేర్పి, పిల్లల జీవితాలను బంగారు జీవితాలుగా మార్చే శక్తి ఒక బడిపంతులకే ఉంది. అటువంటి మార్గాన్ని ఎంచుకున్న టీచరమ్మ వీణకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేద్దాం.

# కారు లారీ ఢీ

## ముగ్గురికి గాయాలు



పామిడి, రూరల్ మేజర్ న్యూస్ : మండలంలోని పొగరూరు గ్రామ సమీపాన 44వ జాతీయ రహదారి వంతెనపై కారును లారీ ఢీ కొనడంతో ముగ్గురు గాయాల పాలయ్యారు. పోలీసుల వివరాల మేరకు... కర్నూలు నుంచి అనంతపురం వైపునకు వెళ్తున్న కారును గుత్తి నుంచి అనంతపురం వెళ్తున్న లారీ కారును వెనుకవైపు ఢీ కొనడంతో ప్రమాదం చోటుచేసు కుంది. ఈ ప్రమాదంలో కారు పూర్తిగా నుజ్జునుజ్జు కావడంతో కారులోని ముగ్గురు గాయాల పాలయ్యారు. భరత్ కుమార్ తీవ్ర గాయాలు కాగా సాయి, దర్శన్కు స్వల్ప గాయాలయ్యాయి. వంతెనపై కారు, లారీ అడ్డుగా ఉండడం తో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సంఘటనాస్థలానికి చేరు కున్న పోలీసులు ట్రాఫిక్ లో నిలిచిపోయిన వాహనాలను తరలించారు. క్షతగాత్రు లను పామిడి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి




అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగర శివారు,లోని ఇంద్రజిత్తు నగర్ లోని నివాసముండే పాండు(41) తన కూతురికి ఇడ్లీ కోసం అనంతపురానికి వస్తూ ఉండగా బైపాస్ లోని ఎస్సార్ పెట్రోల్ బంక్, వద్ద ఆవుల గుంపు, అడ్డు రావడంతో స్కిడ్ అయ్యి తలకి తీవ్ర గాయాలయ్యాయి 21వ తేదీ నుంచి చికిత్స పొందుతూ నేడు చనిపోయాడు భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ పోలీసులు తెలియజేశారు.

# భగ్గుమన్న తెలుగు తమ్ముళ్లు

## రచ్చ కట్ట కోసం రచ్చకెక్కిన పంచాయతీ



### గ్రామస్తులపై టిడిపి నాయకుడు ఫిర్యాదు

కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ నాయకులు ఒకరికొక్కరు తన్నుకోవడం పట్టణంలో పలు విధాలుగా కారణాలు బయటికి వచ్చాయి. ఒకే పార్టీకి చెందిన వ్యక్తులు ఒకరికొకరు విమర్శించుకుంటూ పోలీసులకు ఫిర్యాదు దాకా వెళ్లారు. మున్సిపాలిటీలోని దేవాదుల కొండ గ్రామంలో గ్రామానికి చెందిన రచ్చ కట్ట కోసం గ్రామస్తులు పంచాయతీ రచ్చ కేక్కింది. గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు ఓంకార్ యాదవ్ గ్రామ టీడీపీ నాయకులు పై కళ్యాణదుర్గం పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులు ఎదుట ఓంకార్ తనయుడు పవన్ యాదవ్ తన వర్గం కలిపి గ్రామ టీడీపీ నేతలతో వాగ్వివాదం చోటుచేసుకుంది. చివరికి దేవాదుల కొండలో గ్రామస్తులతో సీఐ యువరాజ్ వాదనలు విని సర్ది చెప్పేందుకు చేరుకున్నాడు. అయితే వినాయక మండపం ఏర్పాటుకు గ్రామ రచ్చకట్ట పై గ్రామ పెద్దల సూచనలు సహకారంతో యువత ఏర్పాట్లు చేయాడంతో మొదలైంది అసలైన గొడవ. టీడీపీ నాయకులు ఒకరి పై ఒకరు పిర్యాదు చేసుకునేదాకా వెళ్ళింది.  చివరికి ఫిర్యాదు దారుడి వైపు మొగ్గుచూపుతారా లేక గ్రామస్తులు వైపు చెబుతాడా అని గ్రామ ప్రజలు వేచిచుడాల్సిందే.



# నమ్మితే.. నట్టేట ముంచాడు

**రూ 1.86 కోట్లు ఎన్ఆర్ఐ మోసం**

**బాధితుడు శరత్బాబు. మీడియా సమావేశం.**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** ఇంటి కన్స్ట్రక్షన్ డబ్బులు రూ.1.86 కోట్లు చెల్లించకుండా మోసం చేశారంటూ ఇంటీరియర్ డిజైనర్ శరత్బాబు ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా అట్లాంటాలో ఉండే ఎన్ఆర్ఐ సురేంద్రబాబు తన్ని నిండా ముంచాడని వాపోయాడు. ఆదివారం రుద్రంపేటలోని శ్రీ చైతన్య స్కూల్లో శరత్ మీడియాతో మాట్లాడారు. శ్రీచైతన్య స్కూల్కు ఎదుట ఉన్న ఓ ఇంటిని ఆధునీకరణ కోసం ఎన్ఆరఐ సురేంద్రబాబు తన వద్దకు వచ్చాడన్నారు. 2 ఏళ్లు పట్టే వర్క్ ను 18 నెలలోనే పూర్తి చేశానన్నారు. ఇంటి పనుల కోసం అడిగినప్పుడు 10 లక్షలు అడిగితే... రూ.2 లక్షలు లేదా రూ.3 లక్షలు ఇచ్చేవాడన్నారు. ఇంటి కోసం సుమారు రూ.4 కోట్ల పైచిలుకు ఖర్చు పెట్టానన్నారు. ఇప్పటి వరకూ ఎన్ఆర్ ఐ సురేంద్రబాబు కేవలం తనకు రూ.2.19 కోట్లు మాత్రమే ఇచ్చారని, మరో 1.86 కోట్లు ఇవ్వాలన్నాడు. డబ్బులు అడిగినటప్పుడు ఇంటి ఓపెనింగ్ రోజు ఇస్తానంటూ చెపుతూ ,2024 డిసెంబర్ 26న ఇంటి ఓపెనింగ్ జరిగిందన్నారు. ఆ రోజు డబ్బులు ఇవ్వమంటే అడిగితే... అమెరికా వెళ్లిన తర్వాత ఇస్తానంటూ చెప్పి,. జనవరి నుంచి తన ఫోన్ ఎత్తడం లేదని వాపోయారు. ఇప్పుడు తనకు ఆత్మహత్యే శరణ్య అంటూ వాపోయారు.

## జిల్లా మొదటి ర్యాంకర్ ఉమా మహేష్ ను సన్మానించిన ఎమ్మెల్యే సురేంద్రబాబు

**ఎమ్మెల్యే ఉచిత కోచింగ్ ప్రోత్సాహంతో ముందుకెళ్లిన నాయి బ్రాహ్మణుడు**

**ఉచిత డీఎస్సీ కోచింగ్ ఇచ్చిన ఎమ్మెల్యేకు రుణపడి ఉంటా - నూతన ఉపాధ్యాయుడు ఉమామహేశ్వర్**

**ఉమామహేశ్వర్ ను ఘనంగా సన్మానించిన నాయి బ్రాహ్మణ కుల సంఘాల పెద్దలు**



**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** నాయి బ్రాహ్మణులు అంటే సాదాసీదాగా గ్రామాలలో వారి కులవృత్తి అయినటువంటి క్షవరం చేసుకుంటూ జీవనం సాగించే కుటుంబాలు ఎన్నో. అలాంటిది ఓ నాయి బ్రాహ్మణ యువకుడు అనంత జిల్లాలోని మెగా డీఎస్సీలో పీఈటి (వ్యాయం) పోస్టును జిల్లాలో మొదటి ర్యాంక్ సాధించి, రాష్ట్రంలో రెండవ ర్యాంకు సాధించిన ఓ నిరుపేద కుటుంబానికి సంబం ధించిన నాయి బ్రాహ్మణ యువకుడు ఉమామహేశ్వర్ యువకులకు ఆదర్శంగా నిలబడ్డాడు. వివరాల్లోకెళితే... కంబదూర్ మండలం నూతిమ డుగు గ్రామానికి చెందిన నిరుపేద నాయి బ్రాహ్మణ కుటుంబానికి చెందిన ఉమామహేష్ ను ఎమ్మెల్యే సురేంద్రబా బు ఘనంగా సత్కరించారు. అనంతరం నూతన ఉపాధ్యాయుడు ఉమా మహేష్ మాట్లాడుతూ కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు పూర్తితో నాతో పాటు ఎంతోమంది ఉపాధ్యాయుల ఉద్యోగులు సాధించి, నియోజకవర్గానికి, ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు పేరు ప్రతిష్టలు తీసుకొచ్చారన్నారు. అనంతరం నాయి బ్రాహ్మణుల కుల సంఘాల ఎమ్మెల్యే సురేంద్రబాబును, మొదటి ర్యాంకు సాధించిన ఉమామహేశ్వర ను ఘనంగా సన్మానించారు. అనంతరం నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాయలసీమ కన్వీనర్ బెలుగుప్ప ధనుంజయ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో నాయి బ్రాహ్మణులకు ఎన్నో విధాలు మేలు చేకూరుతుందన్నారు. ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు, నాయి బ్రాహ్మణ కులానికి చెందిన ఉమామహేశ్ ను నాయి బ్రాహ్మణ కుల సంఘాల తరఫున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లికార్జున, యోగానంద, మోహన్ ప్రకాష్, ఆత్మకూరు ఆనంద్, ఎం సి తిమ్మప్ప, ఎం సి రాజు, వెంకటరమణ, ఆదిమూర్తి, గుండె గాని పల్లి నరసింహులు, సురేంద్ర, కొడిమి రామకృష్ణ, చాపరి వెంకటేశులు రామచంద్ర నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పరిటాల కుటుంబానికి కులాలు, మతాలు లేవు..

## రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

- **బండమీదపల్లిలో పండుగ వాతావరణంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ**
- **కుల వివక్షపై పోరాటం మా ఇంటి నుంచే ప్రారంభమైంది**
- **ముఖ్య అతిథులుగా ఎంపీ పార్థసారథి, పరిటాల శ్రీరామ్**
- **దేశానికి ముఖ చిత్రంగా రాజ్యాంగం ఉంది.. పరిటాల సునీత**
- **అందరూ చదువుకుంటేనే అంబేద్కర్ ఆశయ సాధన సాధ్యం.. పార్థసారథి**



**రాప్తాడు మేజర్ న్యూస్:** కుల వివక్షపై పోరాటం మా ఇంటి నుంచే ప్రారంభమైందని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. మండల పరిధిలోని బండమీదపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హిందూపురం ఎంపీ బి.కే.పార్థసారథి, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ హాజరయ్యారు. గ్రామానికి వచ్చిన నేతలకు ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. పూల వర్షం మధ్య ఊరేగింపు నిర్వహించారు. వందలాదిగా తరలివచ్చిన జనం మధ్య అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే సునీత, పార్థసారథి, శ్రీరామ్ ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి బెంగళూరు నుంచి కూడా పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం ఒక్క కులానికి, మతానికి చెందిన వాడు కాదని.. ఆయన అందరి వాడన్నారు. ఆ రోజుల్లో దళితులు చదువుకోవడం అంటే చాలా కష్టంగా ఉండేదని.. కానీ అలాంటి రోజుల్లో ఎన్నో డిగ్రీలు చదివి.. ఆర్థిక శాఖ మంత్రి అయ్యారన్నారు. అంతేకాకుండా ఎంతో విలువైన రాజ్యాంగాన్ని మనకు అందించారన్నారు. మా కుటుంబానికి కులం లేదు, మతం లేదన్నారు. మేము ఇప్పటికీ ఎవరు వచ్చినా మా టేబుల్ పై అంతా కలిసి భోజనం చేస్తామన్నారు. కానీ ఇప్పటికీ చాలా చోట్ల దళితులు, బీసీలు అంటూ వేరుగా చూస్తున్నారని.. ఇది సరైన పద్ధతి కాదన్నారు. ముఖ్యంగా అట్టడుగు వర్గాల వారు బాగుండాలని అంబేద్కర్ తపించారన్నారు. ఆయా కుటుంబాల వారు పిల్లల్ని బాగా చదివించారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రం ఆర్థికంగా ఎన్నో కష్టాల్లో ఉన్నప్పటికీ సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చారన్నారు. పింఛన్లు తొలిగించారని కొందరు వైఎస్ఆర్ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని.. దీనిని ఎవరూ నమ్మవద్దని.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందుతాయన్నారు. మరోవైపు పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ గ్రామంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ ఒక ఆలయం ప్రారంభోత్సవం జరిగినంత ఘనంగా నిర్వహించారన్నారు. అంబేద్కర్ విగ్రహంలో ఉన్న గంభీరమైన చూపు వెనుక ఎన్నో బాధలు ఉన్నాయన్నారు. అంటరానితనం రాజ్యమేలుతున్న సమయంలో ఆయన లండన్ లో 32 డిగ్రీలు చేశారన్నారు. మన దేశానికి వచ్చిన తర్వాత ఒక ఉద్యోగిగా కూడా ఆయన వివక్ష ఎదుర్కొన్నారన్నారు. అందుకే మన చదువు సమాజం కోసం అని గుర్తించి రాజ్యాంగం రాశారన్నారు. ఆ రోజుల్లో రాజ్యాంగం రాసిన తర్వాత రాజకీయాలకు స్వస్థిపలికారంటే ఆయన ఎంత విలువ కలిగిన నాయకుడో అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ రోజు దేశానికి ముఖ చిత్రం లాంటి రాజ్యాంగం ఉందంటే.. దానికి కారణం అంబేద్కర్ అన్నారు. హిందూపురం ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు నెరవేరాలంటే.. అన్ని వర్గాల వారు చదువు కోవాలని, ఉన్నత ఉద్యోగాలు సాధించాలని, డబ్బు సంపాదించడంతో పాటు రాజకీయాల్లో కూడా రాణించాలన్నారు. గ్రామాల్లో కక్షలు, కార్పణ్యాలకు దూరంగా ఉండటమే కాకుండా ఐకమత్యంగా ముందుకు సాగించాలన్నారు. గత ఐదేళ్లు అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా.. రాజారెడ్డి రాజ్యాంగం నడిచిందన్నారు. గ్రామంలో కమ్యూనిటీ హాల్ కావాలని కోరగా.. ఎంపీ అక్కడికక్కడే 20లక్షలు ఎంపీ నిధుల నుంచి ఇస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పంపుకొండ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కిష్ట,సహకార సంఘం అధ్యక్షులు గోపాల్, బ్రహ్మానందరెడ్డి , తెదేపా నాయకులు గంగలకుంట రమణ,బోయ డిష్ వెంకటరాముడు, మండల ఎస్సీ సెల్ నాయకులు ముత్యాలప్ప, గంజి నరేష్,మరోరు నారాయణ స్వామి, సర్పంచులు సీనయ్య, ఎంపీటీసీ జాఫర్, సోమర నారాయణస్వామి, నాయకులు తెదేపా కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కదలరు.. వదలరు..

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** గ్రామీణ ప్రాంతాల్లో స్థానికంగా పనులు కల్పిస్తూ కూలీలకు ఉపాధి హామీనిస్తూ వారి జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు కృషి చేయాల్సిన ఈ శాఖ


సూర్య
22 Aug 2025 - Page 4
పవన్ శాఖలో పారదర్శకత ఎక్కడ..?

కొందరి సోమరి స్వార్థపరులకు అడ్డగా మారిందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇదే విషయమై నేటి దినపత్రిక సూర్య లోతైన పరిశీలన చేయగా అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా 18 మందికి పైగా వివిధ మండలాల్లో పనిచేయాల్సిన ఉద్యోగ సిబ్బంది అనంతపురం డ్వామా కార్యాలయంలోనే సంవత్సరాల తరబడి విధులను వెలగబెడు తున్నారు. వీరికి మించిన పనిమంతులు ఆ శాఖలో లేరా..? అన్నంతగా వీరితోనే ఇక్కడ పనిచేయించుకోవడంలో ఉన్నతాధికారుల ఆంతర్యం ఏమిటో కూడా బహిర్గతం కావాల్సి ఉంది. డ్వామా కార్యాలయంలోని ప్రధాన శాఖల్లో పాతుకుపోయిన వీరు అవినీతిని సెంట్రలైజేషన్ చేశారన్న ఆరోపణలకు అదుపు లేకుండా పోయింది. మండలాల నుండి పంచాయతీల వారీగా నెలవారి మామూళ్లు.. అంతకుమించి వసూళ్లకు పాల్పడుతున్నారన్న విమర్శలకు సమాధానాలు ఉన్నతాధికారుల నుండి కరవవుతున్నాయి. ఇప్పటికైనా.. డ్వామా ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లతామన్న సమాధానం మాత్రమే కాకుండా చర్యలు తీసుకుంటారా.. అవినీతి ఆరోపణలకు మౌనం అర్థాంగికారంగా వదిలేస్తారా..?

### పవన్ శాఖలో అవినీతి పరు(గు)లకు అడ్డుకట్ట పడేనా..?

పారదర్శకతకు ప్రతీకగా పరిపాలన సాగిస్తున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శాఖలో జిల్లాస్థాయిలో చోటుచేసుకుంటున్న లోటు పాట్లను సరిచేసి పారదర్శకతకు పెద్దపీట వేయాల్సిన జిల్లా ఉన్నతాధికారులు ఉదాశీనంగా వ్యవహరిస్తున్నారు. ఫలితంగా డ్వామాలో ఇంతమంది డిప్యూటేషన్ల పై ఏళ్ల తరబడి పాతుకుపోయి అవినీతికి కేంద్ర బిందువులవుతున్నారన్న ఆరోపణలు మూటగట్టుకుంటున్నారు. ఇప్పటికైనా పవన్ శాఖలో అవినీతి పరు(గు)లకు అడ్డుకట్ట పడేనా..?

**ఫైనాన్స్ సెక్షన్‌లో పనిచేస్తున్న కడియాల పద్మజ గత 14 సంవత్సరాలుగా డ్వామా కార్యాలయంలోని ఉన్నారు. ప్రస్తుతం ఈమె పేరు ఎల్లనూరు మండలంలో ఉంది.**

**గత ఎనిమిది సంవత్సరాలుగా ఇక్కడే పనిచేస్తున్న రమణయ్య ప్రస్తుత హెచ్ఆర్ సెక్షన్లో ఉన్నాడు. ఈయన పేరు గార్లదిన్నె మండలంలో ఉంది.**

**గత ఎనిమిది సంవత్సరాల నుంచి ఇక్కడే పనిచేస్తున్న హనుమంతు ప్రస్తుతం హెచ్ఆర్ సెక్షన్లో ఉన్నారు. ఈయన పేరు పుట్లూరు మండలంలో ఉంది.**

**ఆరు సంవత్సరాలకు పైబడి ఇక్కడే పని చేస్తున్న గోపీలత ప్రస్తుతం జీఎస్ సెక్షన్లో ఉన్నారు. ఈమె పేరు కూడేరు మండలంలో ఉంది.**

**ఐదు సంవత్సరాలకు పైబడి ఇక్కడ పనిచేస్తున్న భీమాదేవి ప్రస్తుతం డివిఓ సెక్షన్లో ఉన్నారు. ఈమె పేరు నార్పల మండలంలో ఉంది.**

**పిడి సీసీగా పనిచేస్తున్న ప్రతాప్ పేరు వజ్రకరూర్ మండలంలో ఉంది.**

**పిడి సీసీగా ఉన్న సతీష్ 15 సంవత్సరాలుగా ఇక్కడే పనిచేస్తున్నారు. ఈయన పేరు గుమ్మగట్ట మండలంలో ఉంది.**

**గత పది సంవత్సరాలుగా ఇక్కడే పని చేస్తున్న వరలక్ష్మి పేరు పామిడిలో ఉంది.**

**గత ఐదు సంవత్సరాలుగా ఇక్కడే పనిచేస్తున్న అర్జున్ పేరు కనేకల్లు మండలంలో ఉంది.**

**గత ఆరు సంవత్సరాలుగా ఇక్కడే పని చేస్తున్న సైలేంద్ర పేరు సింగనమల మండలంలో ఉంది.**

**డివిటి సెక్షన్లో పనిచేస్తున్న ఓబులమ్మ గత ఆరు సంవత్సరాలుగా ఇక్కడే పనిచేస్తుండగా ఈమె పేరు రాయదుర్గం మండలంలో ఉంది.**

**డివిటి సెక్షన్లో పనిచేస్తున్న పద్మావతి పేరు నార్పల మండలంలో ఉంది.**

**గత 14 సంవత్సరాల నుంచి ఇక్కడే పనిచేస్తున్న సురేంద్ర పేరు గుత్తి మండలంలో ఉంది.**

**జిఐఎస్ సెక్షన్లో ఉన్న శేషు గత ఎనిమిది సంవత్సరాలుగా ఇక్కడే పనిచేస్తున్నారు.**

**హెచ్ఆర్ సెక్షన్లో ఉన్న శీన గత పదిసంవత్సరాల పైబడి ఇక్కడే పనిచేస్తున్నారు.**

**గత ఐదు సంవత్సరాలుగా కరుణ ఇక్కడే పనిచేస్తున్నారు.**

**మరో ఇద్దరు డిప్యూటేషన్ లపై ప్రజా ప్రతినిధులకు పీఏలుగా వెళ్లారు.**

# జూనియర్ ఎన్టీఆర్ అభిమానులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

## – పోలీసులతో వాగ్వివాదం –పోలీసు స్టేషన్కు తరలింపు



పామిడి రూరల్. మేజర్ న్యూస్: అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకట ప్రసాద్ ఇంటి మ ఎట్టడికి వెళ్తున్న జూనియర్ ఎన్టీఆర్ అభిమానులను ఆదివారం పామిడిలోనే పోలీ సులు అదుపులోకి తీసుకున్నారు. వార్-2 సినిమా ప్రదర్శనపై జూనియర్ ఎన్టీఆర్పై అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి దుర్భాషలాడాడని అభిమానులు ఎమ్మెల్యే ఇంటి ముట్టడికి వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చారు. విషయం తెలు సుకున్న పామిడి సీఐ యుగంధర్ తన సిబ్బందితో 44వ జాతీయ రహదారిపై అంబేద్కర్ కాలనీ వద్దనే అభిమానులను నిలిపివేశారు. దీంతో అభిమానులు పోలీ సులతో వాదనకు దిగారు. తమ కథానాయకునిపై బాధ్యతాయుతమైన శాసనస భ్యులుగా ఉండి అసభ్యంగా ఎలా మాట్లాడతారంటూ నిలదీశారు. బహిరంగంగా క్షమాపణ చెప్పాలన్నారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. టీడీపీ నుంచి సస్పెండ్ చేయాలని పట్టుబట్టారు. దీంతో పరిస్థితి ఉద్రిక్త తకు దారితీయకుండా గుత్తి, పెద్దవడుగూరు, గార్లదిన్నె పోలీసులతో పాటు అనంత పురం నుంచి స్పెషల్ పార్టీ పోలీసులు పెద్దఎత్తున చేరుకున్నారు. . అదుపులోకి తీసుకున్న అభిమానులను గుత్తి, పెద్దవడుగూరు పోలీసు స్టేషన్లకు తరలించారు.

# లేపాక్షి ఆలయాన్ని పూజలు నిర్వహించిన సిబిఐ కోర్టు న్యాయమూర్తి



లేపాక్షి, మేజర్ న్యూస్ : లేపాక్షి గ్రామంలో వెలిసిఉన్న శ్రీ వీరభద్ర స్వామి ఆలయానికి ఆదివారం సి.బి. కోర్టు కోర్టు న్యాయమూర్తి గజానన్ భట్ కుటుంబ సభ్యులతో దర్శించుకు న్నారు. వీరికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. వీరికి దేవదాయ శాఖ తరపున, ఆలయ కమిటీ చైర్మన్ సి రమానందన్ ఆలయ మర్యాదలతో సత్కరించారు.

# ప్రధాని మోడీ సుపరిపాలనపై బిజెపి నాయకుల విస్తృత ప్రచారం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : దేశ ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో ఆదివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాణి నగర్ మండలం, రైల్వే స్టేషన్ , రెవెన్యూ కాలనీలలో ఇంటింటికి, దుకాణదారులు వద్దకు వెళ్లి కరపత్రాలు పంచుతూ కేంద్రంలో ప్రధాని మోడీ ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బోనాల మారుతి గోవింద ప్రసాద్ నాయకత్వంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి ,జిల్లా కార్యదర్శి డా.పోగుల నాగేంద్ర ,మండల అధ్యక్షులు చిరంజీవి,జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ భీమశేఖర్ , ఓబిసి మోర్చా చక్రధర్ యాదవ్ , దిలీప్ ,శ్రీనాథ్ , అశోక్ నగర్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ ,తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షలో సత్తా చాటిన రైతుబిడ్డ



అగళి మేజర్ న్యూస్: ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్షలో ఇరిగేపల్లి గ్రామానికి చెందిన వక్కలిగ కే. కామరాజు, సరోజమ్మ అనే దంపతుల రైతు కుమారుడు కే.పవన్ కుమార్ జాతీయ అర్హత ప్రవేశ పరీక్షలో 121433 ర్యాంకుతో, స్టేట్ ర్యాంకులో 720కు 458 మార్కులు సాధించి ఉత్తీర్ణుడయ్యాడు. ఇరిగేపల్లి కామరాజు తనకున్న కొద్ది భూమిలో వ్యవసాయం చేస్తూ తన కొడుకును చదివించాడు. పవన్ కుమార్ తన తండ్రి కష్టం చూస్తూ పెరుగుతూ తొలి ప్రయత్నంలోనే నీట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాడు. అగలి లోని విజ్ఞాన భారతి కరస్పాండెంట్ కాంతా రాజు, మధు డి పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు తిమ్మప్ప. ఇ రిగేపల్లి గ్రామ పెద్దలు పవన్ కుమార్ ను అభినందించారు.

# వినాయక విగ్రహ ఏర్పాటు నిర్వాహకులతో సీఐ సమావేశం



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వినాయక విగ్రహ ఏర్పాటుదారులతో రెండవ పట్టణ శ్రీకాంత్ సమావేశం ఏర్పాటు చేశారు. పండుగను ప్రశాంత మైన వాతావరణంలో జరుపుకో వాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని వారికి విజ్ఞప్తి చేశారు. ఎటువంటి గొడవలు జరగకుండా పాదచారులకు ఇబ్బంది జరగకుండా వాహనదారులకు ఇబ్బంది చేయకుండా అన్ని ఏర్పాట్లు చేసుకొని పండుగను సంతోషంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు

# అందరికీ అనుకూలంగా జిల్లా కేంద్రం ఉండాలి

## – అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకువెళ్తాం – బిజెపి జిల్లా అధ్యక్షులు జీఎం శేఖర్



పుట్టపర్తి. మేజర్ న్యూస్: అందరికీ అనుకూలంగా ఉండే ప్రాంతాన్ని జిల్లా కేంద్రంగా ఉండాలని కోరడం జరుగుతుందని శ్రీ సత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జీఎం శేఖర్ పేర్కొన్నారు. ఆదివారం పుట్టపర్తి లోని బిజెపి కార్యాలయంలో రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు గుడిసె దేవానంద్ తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం మార్పు అనేది మీడియాలో వస్తున్నదని, జిల్లా కేంద్రం మార్పు విషయంలో ఎలాంటి క్లారిటీ లేదన్నారు. క్యాబినెట్ సబ్ కమిటీలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఉన్నారని, శ్రీ సత్యసాయి జిల్లాలోని అందరి ప్రజా ప్రతినిధుల అభిప్రాయం మేరకు ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. పుట్టపర్తి లో ఉన్న అనానుకూలతలను కమిటీ ప్రస్తావిస్తే వాటికి సరైన సమాధానం ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. అందరి అభిప్రాయంతోనే ఏదైనా మార్పు అనేది జరుగుతుందని, మెజారిటీ సభ్యులు ఏది కావాలని కోరుకుంటారో వాటికి మేము మద్దతు ఇస్తామన్నారు. ప్రజలందరికీ అనుకూలంగా ఉండే అంశానికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉంటుందని, జిల్లా నలుమూలల నుంచి వచ్చేవారికి జిల్లా కేంద్రం మధ్యలో ఉండాలనే ప్రజల తమ అభిప్రాయాన్ని కమిటీ దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. సెప్టెంబర్ ఒకటి నుంచి గాంధీ జయంతి వరకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలలోకి వెళ్లి అందరికీ తెలియ పరుస్తామన్నారు. సెప్టెంబర్ 1 నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం అయిన 17 వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఇందుకు ఒక కమిటీని ఏర్పాటు చేసి ప్రజలలోకి వెళ్తామన్నారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన గుడిసె దేవానంద్ ను భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి హరికృష్ణ గౌడ్, అధికార ప్రతినిధి జ్యోతి ప్రసాద్, కోశాధికారి సురేంద్రబాబు, జిల్లా కార్యదర్శి జయరాం, ఐటీ సెల్ కన్వీనర్ భాస్కర్ తో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ సత్యసాయి జిల్లా గణేష్ ఉత్సవ సమితి నూతన కమిటీ ఏర్పాటు



**హిందూపురం మేజర్ న్యూస్**: – ఆంధ్రప్రదేశ్ గణేష్ ఉత్సవ సమితి కార్యవర్గ సభ్యులు నిమ్మకాయల రాము ఆధ్వర్యంలో ఆదివారం హిందూపురం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి శ్రీ సత్యసాయి జిల్లా గణేష్ ఉత్సవ సమితి నూతన కమిటీ వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గణేష్ ఉత్సవ సమితి ఆదేశాల మేరకు శ్రీ సత్యసాయి జిల్లా లో నూతన కమిటీ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి వివిధ ప్రాంతాల పెద్దల సూచనల మేరకు, జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం కలిగిస్తూ 27 మంది తో గణేష్ ఉత్సవాలు జిల్లా వ్యాప్తంగా ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా నిర్వహించడం కొరకు నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ నూతన కమిటీకి రిటైర్డ్ డిఎస్పి వి.వి.గిరిధర్ గౌరవ అధ్యక్షులు గా, సుబ్బరాజు గుప్తా జిల్లా అధ్యక్షులుగా, నరేంద్ర కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, ఎర్ర జోడు చంద్ర జిల్లా కోశాధికారిగా సారథ్యం వహిస్తూ జిల్లా మొత్తం కులాలకు అతీతంగా వినాయక చవితి పండుగను సహృద్భావ వాతావరణం లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా, ప్రభుత్వ యంత్రాంగంతో సమన్వయం చేసుకొంటూ పండుగ, నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించడం కొరకు నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని నిమ్మకాయల రాము తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు చారు కీర్తి, బిజెపి రమేష్ రెడ్డి, టి.కే.బాబు, కమిటీ సభ్యులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానాన్ని చేజిక్కించుకున్న హీనా ఫైజా

## – రజత పతకంతో సత్తా చాటిన చిన్నారి

## – కాకినాడ వేదికగా రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలు

## – క్రీడాకారిణి కోచ్ అంజిని ప్రత్యేకంగా అభినందించిన జిల్లా సభ్యులు



అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురం నగరానికి చెందిన హీనా ఫైజా అనే చిన్నారి రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శనను కనిపరిచి ద్వితీయ స్థానంలో నిలిచింది. కాకినాడ వేదికగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీలలో తన అత్యుత్తమ ప్రదర్శనతో రింక్ వన్, రింక్ 3 విభాగాలలో ప్రతిభను కనబరిచి రజత పతకంతో తన సత్తాను చాటుకుంది. జిల్లా నుంచి రాష్ట్ర మరియు సౌత్ జోన్, జాతీయస్థాయి క్రీడా వేదికలలో తన అత్యుత్తమ ప్రదర్శనతో పతకాలను సాధిస్తోంది. క్రీడాకారిణిని అత్యుత్తమంగా తీర్చిదిద్దిన కోచ్ అంజిని ప్రత్యేకంగా అభినందించారు. మరిన్ని టోర్నీలలో అత్యుత్తమంగా రాణించాలని పిలుపునిచ్చారు.

# స్కేటింగ్ పోటీలలో సత్తా చాటిన సోనాక్షి

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: బుక్కరాయసముద్రం గ్రామం కి చెందిన కుమ్మర వేణుగోపాల్,మౌనిక దంపతుల కుమార్తె కుమ్మర సోనాక్షి "5 ఇయర్స్ "రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో యూ.కె.జి చదువుతోంది. పిల్లల్ని కేవలం చదువులకే పరిమితం చేయకుండా క్రీడలు, సాంస్కృతిక అంశాల్లో శిక్షణ ఇస్తుండటం సోనాక్షి కి కలిసొచ్చింది. స్కేటింగ్ను క్రీడాంశంగా ఎంచుకుంది. తరగతులు ముగియగానే స్కేటింగ్ రింగ్కు వెళ్లి ప్రాక్టీస్ చేస్తుంది. స్కేటింగ్ గ్రౌండ్కి వెళ్తే చాలు తనదైన ఆట తీరుతో బాణంలా దూసుకెళ్తుంది. 12 కి పైగా పతకాలను సాధించిన సోనాక్షి, చూసేందుకు స్కేటింగ్ చాలా ముచ్చటగా ఉన్నప్పటికీ చేయాలంటే అంత సులువేం కాదు. శరీరాన్ని వంచటం అందుకు తగ్గట్లుగా బ్యాలెన్స్ చేయటం, ఏకాగ్రత చూపటం ఎంతో ముఖ్యం. శిక్షకుల సాయంతో సోనాక్షి స్కేటింగ్కు సంపాదించిందని మెళకువలు నేర్చుకుంది. స్కేటింగ్లో వివిధ విభాగాల్లో పట్టు సాధించింది. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించింది. ఇప్పటి వరకూ 12 కి పైగా పతకాలు గెలుచుకున్న సోనాక్షి ఈ నెల 22 నుంచి 25 వరకు జరిగిన ఆంధ్రప్రదేశ్ రెండవ ఓపెన్ స్పీడ్ స్కేటింగ్ చాంపియన్ షిప్ పోటీలలో రెండు బ్రాంజ్ మెడల్ను తన కైవసం చేస్కుంది. దాదాపు రెండు సంవత్సరాలుగా కష్టపడి శ్రమిస్తూ సోనాక్షి స్కేటింగ్?లో ప్రాక్టీస్ చేస్తోంది. ఒక్క సంవత్సరం పాటు పోటీల్లో పాల్గొంటోంది. తిరుపతి ,గోవా ,కాకినాడ , వంటి ప్రాంతాల్లో జరిగిన పోటీల్లో సత్తా చాటింది. ఎం ఏ కె స్పీడ్ స్కేటింగ్ అకాడమీ కోచ్ నాగేంద్ర వారి బృదమ్, తల్లి తండ్రులు , గ్రామస్తులు హర్షం వ్యక్తంచేశారు.



## సాయి ట్రస్ట్ అధ్యక్షుడు 104 సారి రక్తదానం



అనంతపురం, మేజర్ న్యూస్ : గిన్నిస్ బుక్‌లో చోటు సాధనలో భాగంగా ఎన్టీఆర్ ట్రస్ట్ మరియు బ్రహ్మకుమారి ఈశ్వరి విశ్వవిద్యాలయంలి వారు వినాయక చవితి విశ్వ బందు దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ మార్గ్ లో బ్రహ్మకుమారి ఈశ్వర్య విశ్వవిద్యాలయం లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి లిముఖ్యఅతిథిగా డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శైలజ ఎన్టీఆర్ ట్రస్టు సభ్యులు ఓం శాంతి సిస్టర్ సరదా శారద సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ పాల్గొన్నారు. మొట్టమొదటిగా సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డావిజయ సాయికుమార్ రక్తదానం చేసి కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా డావిజయ సాయికుమార్ మాట్లాడుతూ 1990 సంవత్సరం నుండి తాను రక్తదాన కార్యక్రమాన్ని ప్రారంభించామని ఈరోజుడికి 104వ సారి డాక్టర్ చేస్తున్నామని రక్త దానం చేస్తున్నామని అంతేకాకుండా సాయి ట్రస్ట్ ద్వారా 35 సంవత్సరాలుగా వేలాది మందితో రక్తదానం చేయించమని ఆయన తెలిపారు.

## భాస్కర పంతులు వీధి సూచిక బోర్డు ఆవిష్కరణ



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో దాదాపు 100 సంవత్సరములు నుండి భాస్కర పంతులు వీధి అని పిలవబడుతున్న కాలనీకి భాస్కర పంతులు అనే సూచిక బోర్డు మునిసిపల్ చైర్మన్ రమేష్ కుమార్ ఆవిష్కరించారు. ఆర్య వైశ్యులకు తర తరాలుగా కులగురువులుగా మార్గదర్శనం చేసినటువంటి గురు భాస్కరాచర్య పట్ల ఉన్న గౌరవంతో వీధికి భాస్కర పంతులు వీధిగా గుర్తింపు వచ్చింది. భాస్కర పంతుల పీఠానికి వారసులుగా వస్తున్న తమ పెద్దల పై ఉన్న గౌరవం వల్ల తమ వీధికి భాస్కరపంతులు వీధిగా గుర్తింపు రావడం పట్ల ఆ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, వార్డు కౌన్సిలర్ రాఘవేంద్ర పట్టణ మాజీ మునిసిపల్ చైర్మన్ బిఎస్ విద్యాసాగర్, మాజీ కౌన్సిలర్ మురళి, పట్టణ టిడిపి అధ్యక్షులు వెంకటేష్, మోదా శివ చైతన్య కుమార్, కొల్లాపు రమ్మ దేవస్థానం కమిటీ ప్రసాద్, భాస్కరపంతుల కుటుంబం తరపున కుటుంబ పెద్దలు జయలక్ష్మి బాలసుబ్రమణ్యం, అరుణాచలం, ఫణి భూషణ శర్మ మరియు కుటుంబ సభ్యులు, వీధి ప్రజలు పాల్గొన్నారు. వీధి బోర్డు ఏర్పాటు పట్ల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు జెపికె రాము హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు. ఈ వీధి బోర్డు ఏర్పాటు చేయడానికి సహకరించిన కౌన్సిలర్ రాఘవేంద్ర చైర్మన్ రమేష్ కుమార్‌కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతు బిడ్డకు డీఎస్సీలో ఐదో ర్యాంకు



బత్తలపల్లి, మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా బత్తలపల్లికి చెందిన బాలగొండ వీరనారప్ప డీఎస్సీ (డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ) ఫలితాలలో సత్తా చాటారు. సాధారణ రైతు కూలీల కుటుంబానికి చెందిన వీరనారప్ప, స్కూల్ అసిస్టెంట్ (తెలుగు) విభాగంలో జిల్లా స్థాయిలో 5వ ర్యాంకు సాధించి అందరినీ ఆశ్చర్యపరిచారు.వీరనారప్ప ఇటీవలనే శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నుండి పీహెచ్‌డీ పట్టా పొందారు. డీఎస్సీ ఫలితాలలో స్కూల్ అసిస్టెంట్ ర్యాంకుతో పాటు, టీజీటీలో 114వ ర్యాంకు, పీజీటీ విభాగంలో 94వ ర్యాంకు సాధించి తన ప్రతిభను చాటుకున్నారు.వీరనారప్ప విజయం పట్ల పలువురు ప్రముఖులు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేసి, శుభాకాంక్షలు తెలిపారు. సాధారణ రైతు కూలీ కుమారుడు ఇంతటి విజయం సాధించడం స్ఫూర్తినిస్తుందని వారు కొనియాడారు.

## విలేజ్ మార్టును ప్రారంభించిన ఎంపీపీ



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ఆదివారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన విలేజ్ మార్ట్ను ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ ప్రారంభించారు. స్థానిక, గ్రామీణ ప్రజలకు చౌక ధరలలో నాణ్యమైన నిత్యవసర వస్తువులు అందించాలని, ఖాతాదారుల నమ్మకాన్ని చూరగొనేందుకు కృషి చేయాలని, ఖాతాదారుల అవసరాలను గుర్తించి వాటిని తీర్చేలా సిబ్బంది పాటుపడాలని. ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## డీఎస్సీలో 21 ర్యాంకు సాధించిన రైతుబిడ్డ శివకుమార్

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : శనివారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాలలో ఎస్జీటీ విభాగంలో 21 ర్యాంకు సాధించి



ఉపాధ్యాయ పోస్టుకి ఎంపికైన మలక వేముల క్రాస్ కు చెందిన రైతుబిడ్డ శివ కుమార్ ను పలువురు అభినందించారు. మలక వేముల క్రాస్ కి చెందిన రైతు సదాశివుడు, పుష్పవతి దంపతులకు ముగ్గురు కుమార్తెలు, శివకుమార్ ఒక కుమారుడు కాగా, సాధారణ రైతు అయిన సదాశివుడు తన పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ఎంతో కష్టించి విద్యాబుద్ధులు అందించారని వారి కృషికిఫలితంగా మొదటి కుమార్తె జ్యోతి సచివాలయంలో సిరికల్చర్ అసిస్టెంట్ గా, రెండవ కుమార్తె అనూష ఎస్జీ టీచర్గా విధులు నిర్వహిస్తున్నారని, మూడవ కుమార్తె బీఎస్సీ బీఈడీ విద్యను అభ్య సించారని, వారి ఏకైక కుమారుడు శివకుమార్ డిఎస్సీ ఫలితాలలో ఉపాధ్యాయ పోస్ట్ కి ఎంపిక కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. శివకుమార్ ని తెలుగుదేశం పార్టీ నాయకులు బండి మల్లికార్జున, హరినాథ్, మంజునాథ్, బషీర్, సూర్యనారాయణ, ఈ సందర్భంగా అభినందించారు.

# పనితీరు మార్చుకోకపోతే చర్యలు : ఎంపీపీ

### - నాన్ టీచింగ్ సిబ్బంది ఆగడాలపై ఎంపీపీకి ఫిర్యాదు చేసిన విద్యార్థినులు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్. ప్రభుత్వ నిర్దేశిత ప్రమాణాల మేరకు నాణ్యమైన భోజనం సకాలంలో అందించక, ఆగడాలకు పాల్పడుతూ ప్రశ్నించిన విద్యార్థి నీలపైనబె దిరింపులకు దిగుతూ, విద్యార్థులకు అందాల్సిన తినుబండారాలు తరలిస్తూ గొడవలకు పాల్పడుతూ పాఠశాల వాతావరణాన్ని కలుషితం చేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బంది పనితీరు మార్చుకోవాలని లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ హెచ్చరించారు. ఆదివారం స్థానిక కేజీబీవీ పాఠశాలను ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ ఆకస్మిక తనిఖీ నిర్వహించగా విస్తుబోయే విషయాలను విద్యార్థినీలు ఎంపీపీ దృష్టికి తెచ్చారు, విద్యార్థినీలకు ప్రతిరోజు సకాలంలో నాణ్యమైన పౌష్టికాహారాన్ని ప్రభుత్వ మెనూ ప్రకారం అందించాల్సి ఉండగా ఉదయం అల్పాహారాన్ని ఎనిమిది గంటల లోపు విద్యార్థినీలకు వడ్డించాల్సి ఉండగా వారి ఇష్టానుసారం అందిస్తున్నారని, అలాగే పప్పు. సాంబారు తయారీలో ఆకుకూరలు, బేడలు నామాత్రంగా వేసి నీళ్ల చారు లాగా వడ్డిస్తున్నారని, రాగి పిండి వేయకుండా కొద్దిపాటి, పిండి, బియ్యంతో ఉడికి ఉడకని ముద్దలాంటి సంగటి పెడుతున్నారని, చపాతీ పూరీలు చేసే సమయంలో విద్యార్థినిలతో చేయిస్తున్నారని, ప్రభుత్వ నిర్దేశిత ప్రమాణాల మేరకు కూరగాయలు, ఆకుకూరలు, బేడలు, నూనె వంటివి వేయకుండా వంటలు చేస్తున్నారని, కుళ్లిన కూరగాయలు కోడిగుడ్లతో వంటలు చేయడంతో తాము అనారోగ్యాలకు గురి అవుతున్నామని విద్యార్థినీలు ఎంపీపీ ఎదుట ఏకరు పెట్టారు, వసతి గృహానికి ప్రభుత్వం సరఫరా చేసే నిత్యవసర సరుకులు, చికెన్, కూరగాయలు, కోడిగుడ్లు, విద్యార్థినీలకు ఇచ్చే కాస్మోటిక్ వస్తువులు, వంట మనుషులు వారి సహాయకులతో ఇళ్లకు తరలిస్తున్నారని ప్రశ్నించిన వారిని బెదిరించడం తిట్టడం చేస్తున్నారని . తల్లిదండ్రులు ఇచ్చిన తిను బండారాలని లాక్కుంటున్నారని, వీరి అఘాయిత్యాలపై ప్రశ్నించిన విద్యార్థినులను బెదిరిస్తున్నారని,



పాఠశాల వాతావరణం దెబ్బతినేలా తరచూ నాన్ టీచింగ్ సిబ్బంది గొడవలు పడుతున్నారని తద్వారా తమ ఏకాగ్రత దెబ్బతింటుందని ఎంపీపీ ఎదుట తమ గోడు వెల్లబోసుకున్నారు. ఈ సందర్భంగా నాన్ టీచింగ్ సిబ్బంది, ఉపా ధ్యాయులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిన ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ మాట్లాడుతూ నిరుపేద వర్గాల కింద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోందని, విద్యార్థినీల విద్యాభివృద్ధి, ఆరోగ్య పరిరక్షణ, విద్యార్థినీలను తమ సొంత బిడ్డల్లాగా చూసుకోవాల్సిన సిబ్బంది ఇష్టానుసారం ప్రవర్తించడం, వారితో పనులు చేయించడం, సృష్టించిన వారిని బెదిరించడం సహించరాని నేరమని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు, వసతి గృహంలో విద్యార్థినిలకు అందుతున్న వసతులు, ఆహారం సరఫరాపై తల్లిదండ్రులు పెద్ద ఎత్తున ఫిర్యాదులు చేస్తున్నారని, గతంలో పలుమార్లు తనిఖీ చేసి హెచ్చరించిన వారి విధానం మార్చుకోకపోవడం దారుణమని అన్నారు, నెల రోజులలోగా పనితీరు మార్చు కోకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయాలపై సంబంధిత ఉన్నతాధికారికి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నసీమా, పంచాయతీ సెక్రటరీ మంజులాదేవి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సేవ చేయడంలోనే సంతృప్తి

### - క్యాంపు చైర్మన్ దాసరి వెంకటేశులు



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పేద ప్రజలకు సేవ చేయడంలోనే ఎంతో సంతృప్తి ఉంది అని క్యాంపు చైర్మన్ దాసరి వెంకటేశులు, అధ్యక్షులు బివి రమణ, కార్యదర్శి దాసరి రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని తొగటవీధిలో గల శ్రీ శాంత కళా చౌడేశ్వరి దేవి ఆలయంలో 114వ ఉచిత వైద్య చికిత్స శిబిరమును వారు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు రెడ్డిపల్లి సుబ్బమ్మ, కీర్తిశేషులు రెడ్డిపల్లి రామప్ప జ్ఞాపకార్థం వీరి కుమారుడు రాజేశ్వరి, రామచంద్ర, సాయి మనోజ్ వారి కుటుంబ సభ్యులు వ్యవహరించడం జరిగిందన్నారు. ఈ శిబిరంలో మొత్తం 280 మందికి వైద్య చికిత్సలను అందించడం జరిగిందని, అంతేకాకుండా నెలకు సరిపడా మందులను కూడా ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు. ఈ శిబిరంలో నిష్ణాతులైన వైద్యులు డాక్టర్ వివేక్ కుల్లాయప్ప, డాక్టర్ జై దీపు నేత, డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ వినయ్ లతో వైద్య చికిత్సలను అందించడంతోపాటు ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను కూడా రోగులకు వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మామిళ్ల అశ్వత్త నారాయణ, బండి నాగరాజు, విజయ్, భాస్కర, ఫణికుమార్, కాచర్ల నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నేడు నేత్రదానంపై వీడియో షో



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో గల మధు కంటి వైద్యశాల, స్వగృహంలో ఈ నెల 25వ తేదీ సోమవారం నేత్ర దానం కార్యక్రమములో భాగంగా అవగాహన కొరకు స్లైడ్స్, వీడియో షో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ అధికారి, కంటి వైద్యాధికారి, సీనియర్ రెడ్ క్రాస్ సంస్థ సంకారపు నరసింహులు తెలిపారు. కావున ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు తెలిపారు. ఈ సమాచారాన్ని పట్టణంలోని వైద్యులందరికీ కూడా తెలపడం జరిగిందని తెలిపారు. కంటిపట్ల చక్కటి అవగాహన ఉన్నప్పుడే కంటిని కాపాడుకోగలమని తెలిపారు. కంటి పట్ల నిర్లక్ష్యం వహిస్తే కంటినె పోగొట్టుకోవలసి వస్తుందని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ కంటిపై ప్రత్యేక శ్రద్ధను కనపరిచి కంటి వెలుగును కాపాడుకోవాలని వారు పిలుపునిచ్చారు.

## రాష్ట్ర స్థాయి టోర్నీకి అగలి వాలీబాల్ జట్టు



అగలి మేజర్ న్యూస్: ఈషా గ్రామోత్సవం ఉమ్మడి అనంతపురం జిల్లా స్థాయిలో జరిగిన వాలీబాల్ టోర్నమెంట్ లో అగలి జట్టు రాష్ట్రస్థాయిలో విజయవాడలో జరిగే టోర్నమెంట్ కు ఎంపికైనారు.ఈషా గ్రామోత్సవం ఉమ్మడి అనంతపురం జిల్లా స్థాయిలో జరిగిన వాలీబాల్ టోర్నమెంట్ లో మొత్తం 22 జట్లు పాల్గొనగా,చివరగా అగళి,తరిమెల ఫైనల్ మ్యాచ్ తలపడగా అగళి జట్టు విన్నర్ గా నిలిచింది. అగళి జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి విజయవాడ జరగబోవు టోర్నీలో అర్హత సాధించిందని అగళి జట్టు నాయకుడు యశ్వంత్ తెలియజేశారు. ఈ జట్టు నందు అర్ ఫత్ ఖాన్, మారుతి, యశ్వంత్, లోహిత్, నవీన్ కుమార్, మంజు, నరసింహ,కరియన్న. పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ శిక్షణా కేంద్రంలో 90 రోజులు శిక్షణ పూర్తి

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం శాసన సభ్యులు పద్మభూషణ్ బాలకృష్ణ ఆదేశాల మేరకు పట్టణంలో సడ్లపల్లి, ముదిరెడ్డిపల్లి నందు ఉన్న కుట్టు మిషన్ శిక్షణా కేంద్రంలో మహిళలు 90 రోజులు పూర్తి చేసుకొన్న సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ హిందూపురం శాసన సభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ హిందూపురం మహిళలకు ప్రత్యేకంగా 5000 కుట్టు మిషన్ లను దాదాపుగా 10 శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. ప్రస్తుతం సడ్లపల్లి, ముదిరెడ్డిపల్లి నందు ఉన్న కుట్టు మిషన్ శిక్షణా కేంద్రంలో శిక్షణ పొందుతున్న మహిళలు 90 రోజులు పూర్తి చేసుకున్నారు. కనుక త్వరలోనే కుట్టు మిషన్లతో పాటు సర్టిఫికెట్లను ఎంఎల్ఏ చేతుల మీదుగా ఇప్పించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, కౌన్సిలర్లు సునీత రెడ్డి, మహాలక్ష్మి , భారతీ, టీడీపీ సీనియర్ నాయకులు నాగరాజు, టీడీపీ నాయకులు వెంకటేష్ రెడ్డి, నారాయణప్ప, లింగారెడ్డి, చలపతి, రామప్ప, వెంకటస్వామి, నాగేంద్ర, హరీష్ కుమార్, నారాయణ రెడ్డి, ఏసీ నాగరాజు, టీఎంసీ గంగులయ్య, మెప్మా సీఓలు, ఆర్పీలు మరియు మహిళలు పాల్గొన్నారు.

:

## మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఎస్ మక్బుల్



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎస్.ఎం.డి ఫారుక్ ఆకస్మికంగా ఈనెల 17వ తేదీన మృతి చెందిన విషయం తెలుసు కున్న కదిరి నియోజ కవర్గ వైకాపా సమన్వ యకర్త బి.ఎస్ మక్బుల్ అహ్మద్ ఆదివారం ఫారుక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతి చెందినటువంటి ఫారు క్ ఇంటికి వెళ్లి ఆయన కుమారులను పరామ ర్శించి, ఫారుక్ కుటుం బానికి ఎల్లవేళలా అండగా ఉంటానని, ఫారుక్ ఆకస్మికంగా మృతి చెందడం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల కన్వీ నర్ గజ్జల రవీం ద్రారెడ్డి, వైస్ కన్వీనర్ శంకర్ నాయుడు, జిల్లా జెడ్పీ కోఆప్షన్ సభ్యులు ఫయాజ్ అలీ, మాజీ మండల కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి లింగాల లోకేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ తాతం జగన్మో హన్, ఎంపీటీసీ ఇక్బాల్, అత్తార్ ఆసిఫ్, నాయకులు పాల్గొన్నారు

## బిజెపి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్



లేపాక్షి, మేజర్ న్యూస్: మండలంలోని ఓబులాపురం గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు ఎం. నరసింహమూర్తి ఆధ్వర్యం లో ఆదివారం ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ ఆశ్ర య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సిబ్బంది సహకారంతో చేప ట్టారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు నరసింహ మూర్తి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రతి వారం ఒక రోజు ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహి స్తామని తెలిపారు. ఈ క్యాంపులలో రోగులకు వైద్య పరీక్షలు, చికిత్స, మందులు పూర్తిగా ఉచితంగా అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని, ఆర్థిక భారం లేకుండా ఆరో గ్య సంరక్షణ కల్పించ డమే తమ లక్ష్యమని ఆయన వివరించారు. ఈ కార్యక్ర మంలో బిజెపి మండ ల ప్రధాన కార్యదర్శి సిరివరం మూర్తి, మండల ఉపాధ్యక్షులు శేఖర్, యువ నాయకులు అవినాష్ రెడ్డి, వార్డు మెంబర్ లక్ష్మీదేవమ్మ, హరీష్, చంద్రప్ప, పరమేష్, శ్రీ ఆశ్రయ మల్టీ స్పెషా లిటీ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## డీఎస్సి పరీక్షల్లో మెరిసిన ఆణిముత్యం చంద్రశేఖర్



అమడగూరు, మేజర్ న్యూస్: మండల పరిధిలో ని ఏ.పుట్లవాం డ్లపల్లి గ్రామానికి చెందిన మద్దె చంద్ర శేఖర్ డీఎస్సీ నందు ఎంపి కయ్యాడు. చంద్ర శేఖర్ ఒక నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి. అమడగూరు ప్రగతి ప్రైవేట్ స్కూల్ నందు ఉపాధ్యా యునిగా పని చేస్తూ, మరొక వైపు పట్టు దలతో కష్టపడి తన భవిష్యత్తు ను నిలబెట్టు కోవాలని ధ్యేయం తో రాత్రి అనగా పగలు అనగా కుటుంబ సమ స్యలు పక్కన పెట్టి తన అన్యన సాధన కోసం కష్టపడి డీఎస్సీ నందు జిల్లా వ్యాప్తంగా 18,ర్యాంక్ తో ఉద్యోగం సంపాదిం చాడు. తమ బిడ్డకు ఉద్యోగం వచ్చినం దుకు తల్లితండ్రులు విద్య నేర్పిన గురువులు తన తోటి స్నేహితుల సలహా దారులు ఆనందంతో హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## వినాయక చవితి వేడుకలకు పోలీస్ వారికి అనుమతి తప్పనిసరి



అమడగూరు, మేజర్ న్యూస్: వినాయక చవితి పండుగ వేడుకలను సామరస్యంగా జరుపుకోవాలి ట్రైన్ ఎస్సై ప్రదీప్ రాజ్ తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలలో వినాయక చవితి పండుగ వేడు కలను పోలీసులు అనుమతి తప్పని సరిగా తీసుకోవాలని ట్రైనీ ఎస్ఐ ప్రదీప్ రాజ్ తెలిపారు. ఎస్ ఐ విలేకరులతో మాట్లాడుతూ పండుగ వేడుకలను భక్తిశ్ర ద్ధలతో సామరస్యంగా జరుపుకోవాలని మండల ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగ కుండా చూడాలని తెలిపారు. పండుగలో భాను సంచారాలు డీజేలు, లౌడ్ స్పీకర్లు ఎట్టి పరిస్థితులను అనుమతిం చమన్నారు. మండల కమిటీ వారే బాధితులు వహించాలని చట్టాన్ని ఎవరైనా ధిక్కరించిన గొడవల కు పాల్ప డితే వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసు కుంటామని ఎస్సై పేర్కొన్నారు.

## డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్ 8వ ర్యాంక్ సాధించిన దొడ్డావుల జనార్దన్ రెడ్డి



తలుపుల, మేజర్ న్యూస్ : ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ ఫలి తాలలో తలుపుల మండలంలోని ఉబ్బరవాండ్లపల్లి గ్రామానికి చెందిన సంజీవరెడ్డి, సుశీలమ్మ కుమారుడు దొడ్డావుల జనార్దన్ రెడ్డి అనం తపురం జిల్లా వ్యాప్తంగా స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్)నందు ఎనిమిదవ ర్యాంకుతో ఉద్యోగం సాధించాడు. ఉద్యోగం సాధించడం పట్ల తల్లిదండ్రులు, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

# బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఓరువాయి పంచాయతీలో మండల కన్వీనర్ రవి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బాబు షూరిటీ – మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వ హించారు. ఇంటింటా తిరుగుతూ ఎన్నికల సమయంలో ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నెరవేర్చారా అంటు ప్రజలకు తెలియజే శారు. మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగభూషణం మాట్లా డుతూ ప్రజలను మోసం చేసి తప్పుడు హామీలతో అదిల మెక్కిన చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా తూతూ మంత్రంగా పాలను కొనసాగిస్తు న్నారని, నిరుద్యోగ భృతి ఊసే లేదని, అమ్మకు వందన, అన్నదాత సుఖీభవ, కొద్దిమందికే చేకూ ర్చారని ప్రజలు అన్ని గమనిస్తున్నారని ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న మోసాలను ప్రజలు గమనిస్తున్నారని రానున్న రోజుల్లో ఓటు రూపంలో బుద్ధి చెబుతారన్నారు. మండల కన్వీనర్ రవికుమార్ రెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశ యాలను కొనసాగిస్తూ జగనన్న ముఖ్య మంత్రిగా ఉన్న కాలం లో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసు కున్నారని, కూటమి ప్రభుత్వం పేదల పాలిట రాబందుల మారిందని పింఛన్లు పెంచుతూనే అర్హులైన చాలామం దికి పింఛను రద్దు చేయటం ఏమిటని ప్రశ్నించారు. జగనన్న పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టెంపుల్ చైర్మన్ ఆనం ద్ రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగభూషణ, మాజీ సర్పంచులు నరసిం హారెడ్డి, రమణారెడ్డి, సీనియర్ నాయకులు పోరెడ్డి వెంకటరెడ్డి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్లు ఆదిమూర్తి, మండల యూత్ కన్వీనర్ షేక్ మన్సూర్ బాషా, నల్లచెరువు గ్రామ కన్వీనర్ జేసీబి సూరి, ట్రేడ్ యూని యన్ నియోజకవర్గ కన్వీనర్ ఖాదర్ వలి, మండల జనరల్ సెక్రటరీ లక్ష్మీపతి, బీసీ నాయకుడు చిన్నపల్లి హరి, నాయకులు బి. నరసింహారెడ్డి, శివా రెడ్డి, భాస్కర్ రెడ్డి, రమణారెడ్డి, రవి కుమార్ రెడ్డి, ఆది నారాయణ, ఆనంద్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, రామాంజ నేయులు, యాల్లప్ప, వెంకట రమణ (మెంబర్ బాబు ) రెడ్డెప్ప రెడ్డి, వెంకటేష్ నాయుడు, భాస్కర్ నాయుడు, గుత్త వేంకటేష్ నాయుడు, షేక్ మౌలాలి, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

# మా రేట్లను వారు కూడా అనుసరించాలి



**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణ నాయి బ్రాహ్మ ణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పట్టణం లో బార్బర్ షాపులు దాదాపుగా 150 షాపులు ఉన్నాయని, ఆ షాపులు అన్ని మా కమిటీ నిబంధన మేర కు రేట్లు షాపుల్లో తీసుకోవడం జరుగు తున్నదని, కదిరి పట్టణానికి ఇటీవలి కాలంలో ఒక కార్పొ రేట్ సంస్థ ఏర్పాటు చేసిన చీప్ అండ్ బెస్ట్ అనే షాపు మా నిబంధనల్ని అతిక్రమించి రేట్లు చాలా తక్కువగా ఏర్పాటు చేయడం తో పాటు సోషల్ మీడియా లో ప్రసారం చేయడం జరుగు తుందని నాయి బ్రాహ్మణుల వాపో యారు. వారు ఈ విధంగా రేట్లు తీసుకోవడం వల్ల మా కులస్తులు లక్షలు పెట్టుబడులు పెట్టి బాడుగ షాపుల్లో ఉండడం జరుగు తుంది. ఈ విదంగా చేస్తే మా యొక్క జీవనాధారం దెబ్బ తినటం తో పాటు మా కుల వృత్తి యొక్క ప్రాధాన్యత కూడా కోల్పోవడం జరుగు తుందన్నారు. నుండి మా యొక్క సంఘ నిబంధనలు అనుస రించి రేట్లు తీసుకో వాలని తెలియజే సారు. ఈ కార్యక్రమం లో నాయి బ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు రమణ, ఉపాధ్యక్షుడు కృష్ణ,రామంజి నేయులు మంగలి మహాసభ రాష్ట్ర నాయకుడు హరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కలమల మునికుమార్, సంఘ నాయకులు కెబి మల్లి, సీన, కృష్ణ, అంజి, శివ తదితర నాయకులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం

**– హాజరైన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి**



మడకశిర మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఆదివారం 1978– 80వ సంవత్సర ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సర విద్యార్థుల ఆత్మీయ సమావేశ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన గుండుమల తిప్పే స్వామికి వారు శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా , వివిధ వృత్తిలో మరియు సంస్థలో స్థిరపడ్డ వారందరూ ఈరోజు కళాశాల ప్రాంగణంలో కలిసి పాత రోజులను గుర్తుచేసుకొని సరదాగా కార్యక్రమాన్ని పూర్తి చేసుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థుల యోగక్షేమాలను గుండుమల తిప్పేస్వామి అడిగి తెలుసుకుని వారితో సరదాగా కాసేపు గడిపారు..

## వృద్ధురాలికి వీల్ చైర్ వితరణ



పరిగి మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా పరిగి మండలం పుట్టగూ ర్లపల్లి గ్రామానికి చెందిన లక్ష్మమ్మ అనే వికలాంగ వృద్ధురాలికి ఆదివారం బాలకృష్ణ అభిమానులు వీల్ చైర్ ను వితరణ చేశారు. బాధితురాలికి రెండు కాళ్ళు చచ్చుబడి పోయి ఒక చోటు నుండి మరొక చోటుకు కూడా వెళ్లలేని దీన స్థితిలో అవస్థలు పడుతుండేది. ఆమె పరిస్థితిని చూసి చలించిపోయిన భగత్ సింగ్ సేవా సమితి అధ్యక్షుడు కార్తీక్ బాలకృష్ణ వీరాభిమాని సీనియర్ జర్నలిస్ట్, మండల పాత్రికేయ సంఘం అధ్యక్షుడు గిరీష్ కుమార్ దృష్టికి ఆమె సమస్యను తెలుపగా, వెంటనే స్పందించిన గిరీష్ రూ 5వేల రూపాయల విలువ కలిగిన వీల్ చైర్ ను తన సొంత నిధులతో బాధితురాలికి అందజేసి . ఈ సందర్భంగా ఆమె బాలకృష్ణ అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలయ్య అభిమానులు హిందూపురం 8 వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ కె. గిరీష్ కుమార్, సేవామందిర్ ఆంజనేయ స్వామి ఆలయ పురోహితులు వాసుదేవ రావు, మోదా ఆది, విప్రో వెంకటేష్, డీలర్ రామంజి, చంద్ర, జనసేన నాయకుడు రమేష్, మూలింటి అంజినప్ప, హనుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు పుట్టపర్తిలో టిడిపి హిందూపురం పార్లమెంట్ కమిటీ సమావేశం..



పుట్టపర్తి, మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో సోమవారం తెలుగుదేశం పార్టీ హిందూపురం పార్లమెంట్ కమిటీ సమావేశం జరగనున్నట్లు మాజీ మంత్రి, పుట్టపర్తి నియోజకవర్గ సమన్వయకర్త పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఉదయం తొమ్మిది గంటలకు జరిగే హిందూపురం తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కమిటీ సమావేశానికి కమిటీ సభ్యులు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి లు హాజరవుతారని ఆయన తెలిపారు. పుట్టపర్తి తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగే సమావేశానికి పుట్టపర్తి నియోజకవర్గం లోని ఆరు మండలాలకు చెందిన మండల కన్వీనర్లతో పాటు సింగిల్ విండో అధ్యక్షులు, పార్టీ యూనిట్ ఇన్చార్జిలు, క్లస్టర్ ఇన్చార్జులు, బూత్ కమిటీ కన్వీనర్లు, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పీటిసి లతోపాటు తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

## మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే

# కూటమి ప్రభుత్వ లక్ష్యం

### – స్త్రీ శక్తి ఉచిత బస్సు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ





**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఈన్నత పాఠశాల ఆవరణంలో సూపర్ సిక్స్ పథకంలో భాగంగా మహిళలకు స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణంపై స్త్రీ శక్తి విజయోత్సవ సభను ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు,కూటమి నాయకులు,టిడిపి నాయకులు,కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు,ఆరు మండలాలకు చెందిన పలువురు మహిళలు పాల్గొనడం జరిగింది. శింగనమల మండల కేంద్రానికి బస్సులో మహిళలుతో కలిసి ఎమ్మెల్యే శ్రావణి శ్రీ ప్రయాణించారు.అనంతరం మహనీయులు డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి మహిళలుతో కలిసి పూల మాల వేసి నివాలర్పించారు. ఆ తర్వాత స్త్రీశక్తి విజయోత్సవ సభకు హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ ప్రతి మహిళను ఆర్థికంగా బలోపేతం చేయడం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకంలో మహిళలకు బలోపేతం చేస్తుందని, వారిని ఆర్థికంగా నిలపడమే లక్ష్యంతో ముందుకు పోతుందన్నారు. మహిళలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ అన్ని విధాలుగా తోడుగా నిలుస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,విద్యాఐటి శాఖ మంత్రి నారా లోకేష్ లకు నియోజకవర్గ మహిళల తరపున ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.ఉచితంగా బస్సులో వెళ్లి తమ పిల్లలను బడిలో చేర్పించి తల్లికి వందనం డబ్బులు అందుకొని తిరిగి అదే బస్సులో ఇంటికి వెళ్లి ఉచితంగా అందుకున్న గ్యాస్ సిలిండర్ ద్వారా మంచి వంటలను చేసుకొని తినవచ్చునని తెలిపారు. ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తుంటే వైసిపి ప్రతి పనికి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. 4 వేలు, 6 వేలు, 15 వేలు గా పెన్షన్ పెంచిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. తల్లికి వందనం కింద చదువుతున్న పిల్లలందరికీ ఆర్థిక సహాయం, దీపం పథకం కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు అమలుతో వైసీపీ పార్టీ ఖాళీ అవుతోందని భయాందోళనతో ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు.వెరిఫికేషన్లో అర్హత ఉన్న పెన్షన్లను మళ్లీ తిరిగి తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారని, ఎవరు భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం చేస్తున్న సుపరిపాలనతో ప్రతి వర్గం సంతోషంగా ఉందని, ఇది జీర్ణించుకోలేక వైసీపీ పార్టీ నాయకులు ప్రజలకు మభ్యపెట్టె కార్యక్రమాలు చేస్తున్నారని, అటువంటి కార్యక్రమాలను ప్రజలు ఎవరు నమ్మవద్దన్నారు.రాష్ట్రంలోని ప్రతి మహిళకు చంద్రన్న తోడుగా వుంటారని అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా వున్న ప్రతి నిరుపేద కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆమె తెలియజేశారు.

# అనంతలో మరోసారి వార్-2 అలజడులు

### – ఎమ్మెల్యే ఇంటి లోకి చొరబడేందుకు ఎన్టీఆర్ అభిమానుల సాహసం

### – భారీ ఎత్తున మొహరించిన పోలీసులు – బహిరంగ క్షమాపణ చెప్పాలంటూ డిమాండ్



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** అనంతలో మరోసారి జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు అలజడులు సృష్టించారు. ఆదివారం ఉదయం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఇంటిలోకి చొరబడేందుకు పెద్ద ఎత్తున ఆయన అభిమానులు ప్రయత్నించారు. గత వారం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ జూనియర్ ఎన్టీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో అనంతపురం నగరంలో వార్ 2 చిత్రం అలజడులు మరోసారి కలకలం రేపాయి. ఏకంగా ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా గత ఆదివారం ఆయన అభిమానులు పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం చేసిన నేపథ్యంలో మంగళవారం బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసిన ఎమ్మెల్యే బహిరంగ క్షమాపణ చెప్పకపోవడంతో ఒక్కసారిగా ఆదివారం వివిధ ప్రాంతాల నుంచి జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు అనంతకు చేరుకున్నారు. దీంతో అనంతపు చేరే వివిధ ప్రాంతాలలో పోలీసులు పకడ్బందీగా చర్యలు చేపట్టి వారిని ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. నగరంలోని రాంనగర్ లో ఉన్న ఎమ్మెల్యే నివాసం వద్దకు చేరుకొని ఆయనకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. బహిరంగ క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేస్తూ నిరసనలు వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ జండాలతో ఆయనే ఇంటిని ముట్టడి చేసేందుకు ప్రయత్నించారు. దీంతో పెద్ద ఎత్తున మొహరించిన పోలీసులు వారిని కట్టడి చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టారు. ఈ అంశానికి సంబంధించి ఎమ్మెల్యే బహిరంగ క్షమాపణలు చెప్పేంతవరకు తమ నిరసనలను కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. ఆయనకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. జై ఎన్టీఆర్ జై జై ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేస్తూ ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున తమ నిరసనలు వ్యక్తం చేశారు. దీంతో అనంతపురం నగరంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పృథ్వీ నాథ్ రెడ్డి



తాడిపత్రి, మేజర్ న్యూస్: తిరుపతి పర్యటనకు విచ్చేసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని బీజేవైఎం రాష్ట్ర సోషల్ మీడియా స్టేట్ కొ కన్వీనర్ గజ్జల పృథ్వీ నాథ్ రెడ్డి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.తాడిపత్రి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బిజెపి పార్టీ కి సంబంధించి పలు సమస్యలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అనంతరం కిషన్ రెడ్డిని శాలువా కప్పి ఘనంగా సన్మానించినట్లు ఆయన తెలిపారు.

## జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా గంగాధర్ రెడ్డి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండలం ఈదులపల్లి గ్రామానికి చెందిన గంగాధర్ రెడ్డిని జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియామకం. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు నుండి సమాచారం. తనపై నమ్మకం ఉంచి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎంపిక చేసిన బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులకు, సహకరించిన ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నానని, బిజెపి పార్టీ అభివృద్ధికి పటిష్టతకు, మరింత విస్తృతపరచడానికి, బిజెపి చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను విరియుగా ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కృషి చేస్తానని తెలిపారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
ఎన్‌పీ కుంట

## స్టీల్ సెంటర్‌లో దూరిన పాము

### – చాకచక్యంతో పట్టుకున్న స్నేక్ క్యాచర్

### – పరిస్థితిని సమీక్షించిన పోలీసులు

అనంతపురం, మేజర్ న్యూస్ : నగరంలోని పాతూరు లో ఉన్న నీలిమ థియేటర్ సమీపంలో కిషోర్ స్టీల్ సెంటర్ లో ఆదివారం మధ్యాహ్నం పాము దర్శనమిచ్చింది. స్టీల్ సెంటర్ నిర్వహిస్తున్న కిషోర్ తాను సెల్ ఫోన్ చూస్తూ ఉండగా ఒక్కసారిగా అతని మీద నుంచి పాము షాపులోకి దూరింది. దీంతో అతను భయభ్రాంతులకు గురై బయటికి పరిగెత్తాడు. దీంతో భారీ ఎత్తున అక్కడికి ప్రజలు చేరుకోవడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. భారీ ఎత్తున జనాలు చేరుతున్న నేపథ్యంలో బ్లూ కోర్ట్ పోలీసులు రమేష్ బాబు, నాసిర్ హుస్సేన్ అక్కడికి చేరుకున్నారు. దీంతో షాపు యజమాని స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్న విషయాన్ని తెలుసుకొని స్నేక్ క్యాచర్ ను పిలిపించారు. దీంతో అతను అత్యంత చాకచక్యంగా గంట పాటు శ్రమించి లోపలికి దూరిన పామును పట్టుకున్నాడు. పట్టుకున్న పామును ప్రదర్శించి ప్రజలలో ఉన్న భయాన్ని పోగొట్టాడు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పెద్ద ఎత్తున పోలీసులు చర్యలు చేపట్టారు.



## ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రప్రదేశ్‌గా
# రూపుదిద్దుకోవాలి

**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ గా రూపుదిద్దాల్సిన అవసరం మనందరి బాధ్యతగా గుర్తేరగాలని ఆత్మకూరు ఎంపీడీవో లక్ష్మీ నరసింహ ఈ మేరకు శనివారం ఆత్మకూరు మండలంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం నిర్వహించారు. శనివారం అన్ని గ్రామపంచాయతీలోను, స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు మండల కేంద్రంలోని మేజర్ పంచాయతీ లో నిర్వహించిన కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ ఎగ్గిడి వరలక్ష్మి , పంచాయతీ కార్యదర్శి , సిబ్బంది పాల్గొని, మండల కేంద్రంలోని పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. పంచాయతీ కార్యాలయం వద్ద స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యం, ముఖ్య ఉద్దేశం, పై సర్పంచ్ వరలక్ష్మి కుప్తంగా వివరించారు. ఆత్మకూరు ఎంపీడీవో లక్ష్మీ నరసింహ మాట్లాడుతూ వీధుల శుభ్రం, కాలువ శుభ్రం చేయుట, కార్యాలయాలు, కార్యాలయ ఆవరణలు శుభ్రం చేయుట, ప్రజలకు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు వాటి లక్షణాలు, వ్యాధులు రాకుండా




తీసుకోవాల్సిన చర్యలు మొదలగు వాటి గురించి వివరంగా అవగాహన కల్పించడం జరిగింది. ఉపాధి హామీ పథకం ద్వారా ఇంకుడు గుంతలు ఏర్పాటుకు ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు ప్రజలు విద్యార్థిని విద్యార్థులు ప్రజలు మహిళా సంఘాల వారు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీ నరసింహ, ఎమ్మార్వో లక్ష్మీ నాయక్, టిడిపి కన్వీనర్ శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో కామక్క, పంచాయతీ కార్యదర్శి సాదిక్, ఎంఈఓ నరసింహారెడ్డి, జూనియర్ కాలేజ్ అధ్యాపకులు నగేష్, తదితరులు కాలేజి సిబ్బంది ఆనంద్, వెంకటనారాయణ, అక్కులప్ప, ఆదెప్ప గ్రామపంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర్ కు అభినందనలు తెలిపిన రాయలసీమ కన్వీనర్ బెలుగుప్ప ధనుంజయ



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** నాయి బ్రాహ్మణ కులానికి చెందిన యువకుడు మెగా డీఎస్సీలో జిల్లాలో మొదటి స్థానం పీఈటీ పోస్ట్ (వ్యాయమం) ఉద్యోగం పొందిన కళ్యాణదుర్గం నియోజకవర్గం కంబ దూరు మండలం నూతిమడుగు గ్రామానికి చెందిన సూర్యనారాయణ కుమారుడు ఉమా మహేష్ కు రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం తరఫున రాయలసీమ కన్వీనర్ బెలుగుప్ప ధనుంజయ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాయలసీమ కన్వీనర్ ధనుంజయ మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో పటిష్టాత్మకంగా మెగా డిఎస్సిని వదిలిం దన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి తదితర నోటిఫికేషన్ తో పాటు మెగా డీఎస్సీ వదలడం, అదేవిధంగా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు తన సొంత నిధులతో ఉచిత మెగా డీఎస్సీ కోచింగ్ ఏర్పాటు చేసి, నియోజకవర్గంలో ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు సంబంధించిన నిరుద్యోగులకు బాసట కల్పించారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు రాష్ట్ర నాయి బ్రాహ్మణులు, జిల్లా నాయి బ్రాహ్మణులు సంఘాల ద్వారా కృతజ్ఞతలు తెలిపారు.

## భారతరత్న నోబెల్ గ్రహీత మదర్ థెరిసా జయంతి, వర్ధంతిలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించాలి

**కంబదూరు, మేజర్ న్యూస్ :** విశ్వమాత, నోబెల్ గ్రహీత, భారత రత్న మదర్ థెరిసా జయంతి, వర్ధంతిలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు నిర్వహించాలని పలు ప్రజా సేవా సంఘాలు, రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి కోరారు. ఆదివారం స్థానిక చల్లా కాంప్లెక్స్ లో జరిగిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ ప్రపంచదేశాలలో ముఖ్యంగా భారతదేశములో విశేషమైన సేవలు కుష్ఠ రోగులకు అందించిన థెరిసా అమ్మ సేవా అంటే ఆమెనే చేసే పరిస్థితి ఉంది, ఆమె సేవలకు గుర్తింపుగా అత్యున్నత మైన పురస్కారం నోబెల్, భారత రత్న, సెయింట్ హుడ్ తో గౌరవించడం జరిగింది. యూగొస్లేవియాలో జన్మించి, భారతదేశంలోని కలకత్తా లో తన తనువును చాలించిన మదర్ థెరిసా యొక్క జయంతి ఈ నెల ఆగస్టు 26వ తేదీన, సెప్టెంబర్ 5న ఆమె వర్ధంతి కార్యక్రమలు అన్ని ప్రభుత్వ కార్యాలయలలో, పాఠశాలలో, కళాశాలలో, ఆసుపత్రులలో అన్ని చోట్ల జరిగితే నేటి తరం పిల్లలు ఆమె జీవితాన్ని ఆదర్శంగా తీసుకొంటారని, అందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు గైకొనేలా జీఓ విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జిల్లా వినియోగదారుల సంఘ గౌరవ



అధ్యక్షులు చల్లా రాజశేఖర్ చౌదరి, జర్నలిస్ట్ లింగ ప్రసాద్, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లికార్జున, సెక్రటరీ తిప్పేస్వామి, ఇన్ఫినిటీ ట్రస్ట్ చైర్మన్ బద్దె నాయక్, స్ఫూర్తి ఫౌండేషన్ నాప నరసింహులు, ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయులు కిరణ్ చౌదరి, హిందీ నరసప్ప ఫౌండేషన్ ఓబుళ రాజు, నారాయణ, మాజీ సర్పంచ్ కరణం మల్లికార్జున బాబు, వార్డెన్ నాగరాజు, ఆది, ఆంధ్ర తిప్పేస్వామి, రోజ్లీ రాజేష్ ఇన్ఫిన్ ఫౌండేషన్ విజయ్ కిషోర్, వన్నూర్ స్వామి, విలేకరి రఘు, జోసెఫ్ కిశోర్, అర్జర్ బాబు, వెటర్నరీ మల్లి, మెడికల్ సోము, బాబా, టీచర్స్ శివానంద, విజయ్ కృష్ణ, బాల రామ్మోహన్, రవి, మదర్ థెరిసా మహిళా సంఘ అధ్యక్షురాలు సెలిన చౌదరి తదితరులు పాల్గొని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

## వినాయక ఉత్సవాల నేపథ్యంలో అన్ని మతాల పెద్దలు, గణేష్ ఉత్సవ కమిటీల నిర్వాహకులతో అనంతపురం డీఎస్పీ



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** గణేష్ ఉత్సవాల ప్రశాంత నిర్వహణకు ఉత్సవ కమిటీ సభ్యులు, మత పెద్దలు సహకరించాలని అనంత పురం డీఎస్పీ శ్రీనివాసరావు పిలుపు అనంత నగర కమిటీలతో పిలుపునిచ్చారు గణేష్ మంటపాలు, పందిళ్ళ ఏర్పాటుకు తప్ప నిసరిగా అనుమతులు పొందాలి అని అన్నారు. గణేష్ ఉత్సవాల నిర్వహ ణలో అల్లర్లు, ఘర్షణలకు తావులేకుండా సభ్యులు బాధ్యత వహించాలని నష్టం చేశారు. ఉత్సవాల నిర్వహణలో ప్రతీ ఒక్కరూ మతసామరస్యాన్ని పాటించాలని.. ఇతర మతాల వారికి ఎటువంటి ఇబ్బందులు గురి చేయకుండా కమిటీ సభ్యులు బాధ్యత వహించాలి, అని,డిఎస్పి విజ్ఞప్తి చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల పేరిట అశ్లీల నృత్యాలు, రికార్డింగు దాన్సులు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు అని, హెచ్చరించారు. ప్రతి పండుగ ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని సదుద్దేశంతో అన్ని మతాల పెద్దలతో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశామని.. మత సామరస్యానికి ప్రతీకగా నిలవాలనీ ,సోషల్ మీడియా లో వచ్చే అసత్య ప్రచారాలపై స్పందించవద్దు అని, డీఎస్పీ శ్రీనివాస విజ్ఞప్తి చేశారు.



## వినాయక చవితి పండుగ సందర్భంగా జాగ్రత్తలు పాటించండి : ఎడి వెంకటసుబ్బరావు

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని మున్సిపాలిటీ, కంబదూర్, కుందుర్పి, సెట్టూరు, బ్రహ్మసముద్రం మండలాలలోని అన్ని గ్రామాల్లో నిర్వహులు కచ్చితంగా విద్యుత్ శాఖ అధికారుల అనుమతులు పొంది తగిన చూచనలు, సలహాలు పాటించాలి. వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయకుడి విగ్రహాలు కొనుక్కొని మండపాలకు తీసుకొస్తుం టారు. విగ్రహాలు ట్రాక్టర్ లో తీసుకెళ్తున్నప్పుడు విగ్రహాల ఎత్తు వల్ల కొన్ని ప్రదేశాల్లో ఎలక్ట్రికల్ వైర్స్ తగిలి, విగ్రహాలు తీసుకెళ్తున్న వారికి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అలాంటి ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలి. వినాయకుడి విగ్రహాల మండపాల దగ్గర నిర్వాహకులు సీరియల్ లైట్స్, డెకరేషన్స్ చేస్తుంటారు. కాబట్టి అక్కడ ఎలక్ట్రికల్ వైర్స్ కి ఇన్సూలేషన్ డ్యామేజ్ కావడం కానీ, జాయింట్స్ వద్ద టేప్ సరిగా చుట్టక పోవడం వల్ల కానీ ప్రమాదాలు జరిగే అవకాశం వుంది. అలా ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. విగ్రహాల నిమజ్జనం ఊరేగింపు (శోభాయాత్ర) మార్గాలలో ఎలెక్ట్రికల్ లైన్స్ తక్కువ ఎత్తులో వుండి విగ్రహాలకు తగిలి ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలి. విగ్రహాల నిమజ్జనం జరిగే ప్రదేశాల్లో నిర్వాహకులు టెంపరరీ లైటింగ్ అరేంజ్‌మెంట్స్ చేస్తూ ఉంటారు. అక్కడ యెటువంటి ఎలెక్ట్రికల్ ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. వినాయకుడి మండపాలకు టెంపరరీ ఎలెక్ట్రికల్ సర్వీసు కనక్షన్ మండప నిర్వాహకులు తీసుకునే విధంగా చూసుకోవాలి.



## 20వ వార్డు నూతన కమిటీ ఏర్పాటు

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ ఎంపీ తలారి రంగయ్య ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 20 వార్డు మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు నీరుగంటి మమత సురేష్ అధ్యక్షతన నూతన కమిటీ ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా మసాలా రవి, ప్రధాన కార్యదర్శిలుగా రియాజ్, ఉదయ్, కటిక శంకర్, జి జిల్లా, కార్యదర్శులుగా బాదర గంగాధర్, జి సునీల్, సాయి, కటికమని, అబ్దుల్ ను నియమించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మసాలా రవి మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలారి రంగయ్య ఆదేశాల మేరకు నూతన కమిటీ ఏర్పాటు చేశారన్నారు. రాబోయే రోజుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి, పార్టీ కోసం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం, పార్టీ అభివృద్ధి కోసం శక్తివంచనీయ లేకుండా పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సుధీర్, తిరుమల వెంకటేష్, జిల్లా అధికార ప్రతినిధి గోపురం శ్రీనివాసులు, బ్రహ్మసముద్రం మండల అధ్యక్షులు చంద్రశేఖర్, విద్యార్థి విభాగ, వాలంటీర్ల విభాగమ అధ్యక్షులు షేక్షావలి, వెలుగు నాగరాజు బోరంపల్లి రాంరెడ్డి పాండు, కోట దేవా పాయింట్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఎరుకల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సాకే పురుషోత్తం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఏపీ ఎరుకల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సాకే పురుషోత్తం ఏకగ్రీ వంగా ఎంపికయ్యారు. ఆదివారం తన ఎంపికకు సంబంధించి వివరాలను సాకే పురుషోత్తం విలేకరులకు వెల్లడించారు. ఏపీ ఎరుకల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుంభ రాంబాబు, రాష్ట్ర కమిటీ సమిష్టి నిర్ణయం మేరకు తనను సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు సాకే పురుషోత్తం తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తనకు అవకాశం కల్పించిన ఏపీ ఎరుకల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుంభ రాంబాబు, రాష్ట్ర క మిటీ ప్రతినిధులకు ఆయన ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ సంద ర్భంగా సాకే పురుషోత్తం మాట్లాడుతూ ఎరుకుల జాతి అభివృద్ధి, హక్కుల సాధన కోసం అందరిని సమన్వయం చేసుకొని ముందుకు సాగుతానని చెప్పారు. జాతి ఉనికిని, ఆత్మగౌరవాన్ని కాపాడుట కోసం, సంక్షేమ సంఘం బలోపేతమే లక్ష్యంగా తన వంతు బాధ్యతలు నిర్వహిస్తానని సాకే పురుషోత్తం తెలిపారు. ఏపీ ఎరుకుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సాకే పురుషోత్తం ఎంపిక పట్ల సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాకే చిరంజీవి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



## బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలోని సత్యనారాయణపేటలో బ్రహ్మకుమారి నిలయంలో విశ్వ బంధుత్వ రాజయోగిని ప్రకాష్ మనీ దాది 15వ స్మృతి ఆ దినోత్సవ శుభ సందర్భంగా ఆదివారం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మ కుమారీలు అనేది మహిళ ఆధ్యాత్మికంలో సాగే ప్రపంచవ్యాప్త ఆధ్యాత్మిక సంస్థ, ఇది వ్యక్తిగత పరివర్తన మరియు ప్రపంచ పునరుద్ధరణకు అంకితమైందని, లాక్టో – వెజిటేరియన్ ఆహారం తీసుకోవడం, మద్యం, పొగాకు వంటి వాటికి దూరంగా ఉండటం, మరియు సంపూర్ణ బ్రహ్మచర్యం పాటించడం వీరి ముఖ్య లక్ష్యాలు. ఈ సంస్థ, ప్రేమ, ధైర్యం, ధర్మబద్ధమైన అభ్యాసం ఆధారంగా ఆధ్యాత్మిక పరిపాలనను ప్రోత్సహిస్తుంది. అలాంటి ఈ సంస్థ రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి అత్యవసరమైన వారికి రక్తదానం చేసి ఎంతో మంది ప్రాణాలను కాపాడుతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, టీడీపీ నాయకులు హరీష్ కుమార్ పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేత



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : సాయి ఆదిత్య కన్స్ట్రక్షన్ అధినేత పురుషోత్తమ మురళీకృష్ణ సహకారంతో నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం చైర్పర్సన్ డాక్టర్ ఎస్ నిర్మల మురళి చేతుల మీదగా పేద కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను అందించారు. నగర శివారులోని అంజనమ్మ వారి కుమారుడు మేస్త్రి పని చేస్తూ 15 అడుగుల ఎత్తు నుంచి కింద పడ్డాడు. మెడకు కాళ్లు చేతులకు గాయాలయ్యాయి. అతను పనికి వెళ్లలేని పరిస్థితిలో ఉన్నాడు. వారి ఆర్థిక పరిస్థితిని గమనించిన నిర్మలమురళి ఆదివారం పుట్టినిల్లు ఆశ్రమంలో రెండు నెలలకు సరిపడా 37 రకాల నిత్యవసర వస్తువులతో పాటు ఒక బియ్యం ప్యాకెట్ అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ రేపటి రోజున రేకీ మాస్టర్ టిబెట్ యోగి మీలారేపా జయంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. మీలారేపా రేకి నేర్పించటం, ధ్యానం నేర్పించడం, రేకీ శక్తితో ఇతరులకు నిత్యం సహాయం చేసేవారు. ఆరోగ్యపరమైన సలహాలతో పాటు అన్నదానం చేసేవారు. ఎల్లప్పుడూ ఇతరుల మేలు కోరుతూ వారిని సన్మార్గంలో నడిపించాలని నిరంతర సాధన చేసిన గొప్ప యోగి అని గుర్తు చేసుకున్నారు. అవసరంలోనూ ఆపదలోనూ ఉన్నవారికి సహాయం చేయాలని కోరారు. పేద కుటుంబానికి నిత్యవసర సరుకులు అందించిన ట్రస్ట్ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ మొదటివారంలో ముఖ్యమంత్రి జిల్లా పర్యటన

### – అనంతపురం రూరల్ మండలం కందుకూరు వద్ద స్థల పరిశీలన చేసిన కలెక్టర్ వినోద్ కుమార్, ఎస్పీ పి.జగదీష్

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సెప్టెంబర్ మొదటివారంలో అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటన కోసం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా ఎస్పీ పి.జగదీష్ స్థల పరిశీలన చేశారు.ముందుగా ఆదివారం సాయంత్రం అనంతపురం రూరల్ మండలంలోని కందుకూరు వద్ద (అనంతపురం – కదిరి జాతీయ రహదారి పక్కన), అనంతరం అనంతపురం – బెంగళూరు జాతీయ రహదారి పక్కన రాప్తాడు మండలంలోని ఎంఐజి లేఅవుట్ వద్ద ఉన్న స్థలాలను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పరిశీలించారు. పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనే వీలుగా అనంతపురం పట్టణానికి దగ్గరలో మరికొన్ని చోట్ల అవసరమైన స్థలాన్ని పరిశీలించాలని ఆర్డీఓని, తహసీల్దార్లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ట్రాఫిక్ వచ్చి వెళ్లేందుకు వీలుగా వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లను పిలిపించి సంబంధిత స్థలాల స్కెచ్ లను సిద్ధం చేసి పంపాంచాలని సూచించారు. త్వరితగతిన స్థలాన్ని గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీఓ కేశవనాయుడు, డీఎస్పీ వెంకటేశులు, అనంతపురం, అనంతపురం రూరల్, గార్లదిన్నె మండలాల తహసీల్దార్లు హరికుమార్, మోహన్ రావు, ఈరమ్మ, ఎస్ఐ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి... పరిష్కారానికి కృషి చేస్తామని ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు విద్యాసాగర్, రమణ పేర్కొన్నారు. ఆదివారం విజయవాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య ( ఏపిపిఎస్ఎఫ్ )రాష్ట్ర స్థాయి సమావేశం రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా 200 మంది పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు.ముఖ్య అతిథులుగా విద్యాసాగర్, రమణలు హాజరై మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య కు ఏపీ ఎన్జీవో అన్ని విధాలా తోడ్పాటు గా ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా రాష్ట్రంలో పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలను, డిఏ అరియర్స్ బకాయిల చెల్లింపులు, పిఆర్సి కమిషన్ నియామకం, పంచాయతీల రీగ్రూపింగ్, సర్వీస్ కమిషన్ ద్వారా నియామకం కావలసిన పంచాయతీ కార్యదర్శులకు గ్రూప్–3 పే స్కేల్ అమలు, పని ఒత్తిడి తగ్గింపు, నిర్దిష్ట పని వేళలు జాబ్ చార్ట్ అమలు అంశాలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఏపీపీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్ మాట్లాడుతూ రాబోయే రెండు నెలలలో జిల్లా కార్యవర్గాన్ని ప్రతి జిల్లాలో ఎంపిక చేసుకొని సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని, తద్వారా ఎన్జీవో రాష్ట్ర సంఘానికి తోడ్పాటును అందిస్తూ ప్రభుత్వ గుర్తింపును పొందవచ్చునని తెలిపారు. ఏపీపీఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రమేష్ మాట్లాడుతూ




పంచాయతీ కార్యదర్శులకు మినిస్ట్రీ రియల్ సిబ్బంది లో సీనియర్ సహాయకులుగా విధులు నిర్వహించు ఫైళ్లను సంబంధిత శాఖకు పంపించారని , సర్వీస్ కమిషన్ ద్వారా నియామకం కాబడిన పంచాయతీ కార్యదర్శులకు గ్రూప్–3 పే స్కేలు అమలుపరచడం,70:30 నిష్పత్తి ఆధారంగా పదోన్నతులు కల్పించుట, మినిస్ట్రీ రియల్ సిబ్బందిగా విధులు నిర్వహించుటకు పంచాయతీ కార్యదర్శులకు అవకాశం కల్పించుట, పదోన్నతుల విషయాన్ని పూర్తిగా, పంచాయతీరాజ్ కమిషనర్ కి బదిలీ చేయుట, తదితర వాటిపై సమావేశంలో తీర్మానించారు. అనంతరం ఏపీపీఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీలో పదిమంది సభ్యులను ఏకగ్రీవంగా తీసుకున్నారు.ఈ సమావేశంలో ఏపీ ఎస్ ఎఫ్ అసోసియేట్ కార్యదర్శి చల్లాప్రసాద్, రాష్ట్ర ట్రెజరర్ కొండలు, రాష్ట్ర కార్యదర్శులు , తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐదవ రోజు పోటాపోటీగా వాజ్‌పాయ్ క్రికెట్ టోర్నీ

### – యువ ఆటగాళ్లతో నిండిపోయిన మైదానం

**శ్రీసత్యసాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని ఆర్టిటి మైదానంలో జరుగుతున్న అటల్ బిహారి వాజ్‌పాయి స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్–2లో ఐదవ రోజు, ఆదివారం నిర్వహించిన పోటీలు అభిమానుల మధ్య ఉత్కంఠ భరితంగా సాగాయి. ఆదివారం జరిగిన రెండు మ్యాచుల్లో నాలుగు జట్లు తమ ప్రతిభను ప్రదర్శించి క్రీడాభిమానులను అలరించాయి. మొదటి మ్యాచ్‌లో నాయక్ వారియర్స్ మరియు ఛత్రపతి శివాజీ–లెవెన్స్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌కు బీజేపీ నాయకులు కోళ్ల మొరం భాస్కర్ రెడ్డి టాస్ వేసి ప్రారంభించారు. ఈ పోరులో నాయక్ వారియర్స్ జట్టు సమన్వయం, మెరిసి 28 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. జట్టు ఆటగాళ్ల కృషి, జట్టు భావం ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. రెండవ మ్యాచ్‌లో కొత్తచెరువు గాంధీనగర్–లెవెన్స్ , బసంపల్లి జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌కు బీజేపీ నాయకులు పోతుకుంట శ్రీనివాసులు టాస్ వేసి ప్రారంభించారు. ప్రారంభం నుంచి చివరి వరకు ఉత్కంఠ భరితంగా సాగిన ఈ పోరులో బసంపల్లి జట్టు సాహసోపేతమైన ఆటతీరుతో 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ముఖ్యంగా చివరి ఓవర్లలో బసంపల్లి జట్టు ప్రదర్శన ప్రేక్షకులను ఉత్సాహపరిచింది. ఈ రోజు జరిగిన రెండు మ్యాచుల్లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన పరుశురాం ఎం.17 (నాయక్ వారియర్స్) మరియు సోము (బసంపల్లి)లకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు దక్కాయి.



తమ అసాధారణ ప్రతిభ, సాహసోపేత ఆటతీరుతో ఈ ఇద్దరు ఆటగాళ్లు మ్యాచ్‌ను తమ పక్షాన నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించారు. రోజురోజుకూ ఉత్కంఠభరితంగా మారుతున్న ఈ అటల్ బిహారి వాజ్‌పాయి స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్–2 పోటీలు క్రీడాభిమానుల్లో విశేష ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. ప్రతి జట్టు విజయ లక్ష్యంతో పోరాడుతుండగా, యువ ఆటగాళ్ల ప్రతిభను వెలికితీయడానికి ఈ టోర్నమెంట్ ఒక అద్భుత వేదికగా నిలుస్తోంది. ఈ కార్యక్రమంలో కోచ్ రాజశేఖర్, కోచ్ పృథ్వి, బిజెపి నాయకులు శ్యామ్ రావు, పోతుకుంట రాజు, సోమ్లా నాయక్, చిన్న లింగమయ్య, పోతుకుంట శ్రీనివాసులు, కోళ్లమూరం భాస్కర్ రెడ్డి, రమేష్, నిమ్మలకుంట శీను, పోతునాగుపల్లి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## వైభీ హళ్లి పంచాయతీలో రచ్చబండ

మడకశిర మేజర్ న్యూస్ : వైఎస్సార్సీపీ అధ్యక్షులు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త ఈర లక్కప్ప ఆదేశాల మేరకు మండల పరిధిలోని వైఎస్ఆర్సిపి వైభీ హళ్లి గ్రామం లో ఆదివారం నాయకులు రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నూతనంగా ఎన్నుకోబడిన పంచాయితీ అధ్యక్షులు వైభీ బాలారెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఆయన వివరించారు. రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయకుండా రైతులను మోసం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామిరెడ్డి పంచాయతీ, ఇంచార్జ్ సత్యనారాయణ, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు శేషాద్రి, పంచాయతీ కమిటీ సభ్యులు యువత అధ్యక్షులు బాబేష్, రైతు అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్, మహిళ అధ్యక్షురాలు ధనలక్ష్మి, మంజునాథ్, దొడ్డయ్య నాగభూషన్ రెడ్డి, మధు, సత్యనారాయణ రెడ్డి, మదన్మోహన్ రెడ్డి, కృష్ణ గౌడ్, రవికుమార్ కార్యవర్గ సభ్యులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## హేమావతిలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని హేమావతి ఉన్నత పాఠశాలలో 2007–08 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమం నందు పూర్వ విద్యార్థులతో పాటు ఉపాధ్యాయ బృందం ప్రస్తుతం ప్రధానోపాధ్యాయుడు తిప్పేస్వామి, రిటైర్డ్ హెడ్మాస్టర్ లింగప్ప, కృష్ణారెడ్డి, నాగరత్న , సురేఖ, విశ్వనాథ్, గోపిక, అరుణ తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని అప్పటి గురువులు పేర్కొన్నారు. వివిధ ఉద్యోగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు గత అనుభవాలను ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను నెమరు వేసుకున్నారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయ బృందానికి శాలువా పూలమాలలతో ఘనంగా చేశారు.





## ప్రజా సమస్యలపై దృష్టి సారించండి

అగళి మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వంలో ప్రజలు ఎదురుకొంటున్న ప్రధాన సమస్యలపై దృష్టి సారించాలని మడకశిర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఈర లక్కప్ప,మండల పార్టీ కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్ నాయకులు కార్యకర్తలకు సూచించారు. మండలంలోని అన్ని పంచాయతీ కేంద్రాల్లో ఆదివారం పంచాయతీ ఇంచార్జ్ ల ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి వైకాపా రాష్ట్ర అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా అగళి మండలంలో అన్ని పంచాయతీల్లో వైకాపా గ్రామ కమిటీలు పూర్తి చేసినట్లు తెలిపారు.ఆదివారం ప్రతి పంచాయతీలోనూ రచ్చబండ కార్యక్రమంలో స్థానిక కమిటీలతో చర్చించారు. మండల నాయకులు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశాల్లో ప్రస్తుత కూటమి ప్రభుత్వ రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ప్రతి పంచాయతీలోనూ తొలగించిన అర్హుల దివ్యాంగుల పింఛన్లను, ఉపాధి హామీ నిధులు గ్రామపంచాయతీ నిధులు గురించి టిడిపి ప్రభుత్వం వినియోగిస్తున్న తీరు గురించి చర్చించారు.టిడిపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ 6 పథకాల గురించి, ఆడబిడ్డ నిధి కింద ప్రతి నెల రూ. 1500, 50 ఏళ్లకే ఎస్సీ ఎస్టీ బీసీ వృద్ధాప్య పెన్షన్లు మంజూరు చేసే వరకు పోరాటం చేయాలని వైకాపా పంచాయతీ అధ్యక్షులు ఇన్చార్జ్ కమిటీ సభ్యులు గ్రామ పెద్దల అభిప్రాయం, సూపర్ సిక్స్ పథకాల హామీల అమలు తీరుపై పంచాయతీల్లో ప్రజల అభిప్రాయాన్ని సేకరించడం పై చర్చించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముద్దరాజు,వైకాపా గ్రామ కమిటీ అధ్యక్షులు గ్రామ రైతు అధ్యక్షులు మహిళా అధ్యక్షురాలు గ్రామ యువత అధ్యక్షులు పంచాయతీ వైయస్సార్సీపి సీనియర్ నాయకులు గ్రీన్ భారత్ ఫౌండేషన్ కామరాజు, దళిత నాయకుడు అగలి ఈరన్న, రామచంద్రప్ప, మంజునాథ్ నాగరాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ మోసం గ్యారంటీ



అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ లోని రుద్రంపేట పంచాయతీ వికలాంగుల కాలనీలో వైయస్సార్ పార్టీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సాదిక్ వలి ఎంపిటిసి మెహబూబ్ బి ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు జరిగిన మోసాన్ని వివరించడం జరిగింది ఈ సందర్భంగా వైయస్సార్ పార్టీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సాధిక్ వలి ఎంపిటిసి మహబూబ్ తదితరులు మాట్లాడుతూ అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు రుద్రంపేట పంచాయతీలోనే వికలాంగులు కొట్టాలు, అజయ్ గౌస్ కాలనీ అన్ని కాలనీలోనూ బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు జరిగిన మోసాన్ని వివరించి ప్రజలకు ఏ ఏ సంక్షేమ పథకాలు రాలేదు వివరాలను సైతం నమోదు చేయడం జరిగిందని ప్రజలకు అన్ని పథకాలు సంక్షేమం అందాలంటే వైయస్సార్ పార్టీతోనే సాధ్యమని ప్రజలంతా ఏ ఇంటి వద్దకు వెళ్ళినా కూడా తమకు చెబుతున్నారని ఇప్పటికైనా తొలగించిన పింఛన్లను కూడా వెంటనే వికలాంగులకు అందించాలని లేకుంటే పెద్ద ఎత్తున పోరాటాలు చేసేందుకు కూడా వెనకాడ బొమ్మని వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సాదిక్ వలి ఎంపీటీసీ మహబూబ్ బీ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో 18 వ వార్డు మెంబర్ పద్మావతి, బీసీ సెల్ నగర ఉపాధ్యక్షుడు అవేట రామ్మూర్తి, వెంకటేష్, పరంధామ వెంకట్రాముడు అక్కమ్మ జయమ్మ నాగమణి, సిమ్మి, ఆరిఫా, హసీనా పలువురు వికలాంగులు కాలనీకి సంబంధించిన వైఎస్ఆర్ పార్టీ నాయకులు అంతా కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## న్యాయస్థానాలలో నామినేటెడ్ పీపీ పోస్టులలో బీసీ న్యాయవాదులకు 50శాతం కల్పించాలి - సాకేనరేష్



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని పెన్షనర్స్ భవన్ లో బిసి న్యాయవాదుల సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మేకల రామాంజినేయులు, కంసల అశోక్ కుమార్ ల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీసీ న్యాయవాదుల సంఘం రాష్ట్ర కన్వీనర్ సాకేనరేష్ హాజరై, అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం న్యాయస్థానాలలో పీపీ, ఏపీపి, జీపీ, ఏజిపి వంటి నామినేటెడ్ పదవులలో 50 శాతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం కోసం బీసీలు ఎంతో కృషి చేశారని, కావున నామినేటెడ్ పదవులలో తగిన ప్రాధాన్యత కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ న్యాయవాదుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంసల కిషోర్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు, నారాయణ స్వామి, లక్ష్మీనారాయణ, నరసింహులు, గంగాద్రి పాల్గొన్నారు.

## హిందూపురంలో సైన్స్ మార్చ్




హిందూపురం మేజర్ న్యూస్: - స్థానిక పట్టణంలో ఇండియా మార్చ్ ఫర్ సైన్స్ (ఐ ఎం ఎఫ్ ఎస్ ) ఆర్గనైజేషన్ తరపున శ్రీ శేఖర్ అకాడమీ సహకారంతో ఆదివారం సైన్స్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ మార్చ్ శేఖర్ అకాడమీ నుంచి వాల్మీకి సర్కిల్ మీదుగా చిన్న మార్కెట్ వరకు కొనసాగింది. ఆద్యంతం అకాడమీ విద్యార్థులు సైన్స్ ను కొనసాగించాలి! మూఢనమ్మకాలను నివారించాలి! శాస్త్రీయ విద్య కావాలి అశాస్త్రీయ ఆలోచనలు వద్దు! ప్రకృతిని కాలుష్యం నుండి కాపాడాలి! అని నినాదాలు చేశారు. చిన్న మార్కెట్ సర్కిల్ లో మానవ హారాన్ని నిర్మించి ఈ సైన్స్ మార్చ్ కు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ ఇంచార్జ్ మల్లిక్ దత్ కుమార్ మాట్లాడుతూ 2017 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా ఈ సైన్స్ మార్చ్ నిర్వహించ బడుతోందని, అందులో భాగంగానే ఈ కార్యక్రమం జరుగు తోందని తెలిపారు. విద్యార్థులను శాస్త్రీయంగా ఆలోచింప చేయడానికి అవసరమైన డార్విన్ సిద్ధాంతం, ఆవర్తన పట్టిక, మొఘలుల చరిత్ర, ప్రజాస్వామ్యం మరియు మానవ హక్కులు అనే అంశాలను ఎన్ ఈ పి 2020 ద్వారా తొలగించారని, వాటిని తిరిగి పాఠ్యపుస్తకాలలో చేర్చాలని, అదేవిధంగా మూఢనమ్మకాల నివారణా చట్టాన్ని ప్రభుత్వాలు తీసుకురావాలని, ప్రకృతిని కాపాడాలని డిమాండ్ చేశారు. శ్రీ శేఖర్ అకాడమీ కరస్పాండెంట్ చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయత చాలా అవసరమని, ప్రకృతిని కాపాడుకోవాలని ప్లాస్టిక్ ను నిషేధించాలని కోరారు. ఈ సైన్స్ మార్చ్ కు ఆల్ ఇండియా డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ (ఏ ఐ డి ఎస్ ఓ) తరఫున రాష్ట్ర కార్యదర్శి మహేష్, సభ్యులు పూజిత, జయచంద్ర మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రేక్ త్రూ సైన్స్ సొసైటీ సభ్యులు ఎం. సురేంద్ర నాథ్ రెడ్డి, సలీం భాష, ఉపాధ్యాయులు గోపాలకృష్ణ, లావణ్య, హర్షిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## చత్రం పంచాయతీలో రచ్చబండ కార్యక్రమం

మడకశిర మేజర్ న్యూస్: వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ సమన్వయకర్త ఈర లక్కప్ప ఆధ్వర్యంలో మండల పరిధిలోని చత్రం గ్రామపంచాయతీలో ఇన్చార్జి సత్యనారాయణ, చత్రం పంచాయతీ సర్పంచ్ తిప్పన్న అదేవిధంగా మడకశిర నియోజకవర్గ పబ్లిక్ సిటీ అధ్యక్షులు సికందర్ అధ్యక్షతన రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను వారు వివరించారు. ఎన్నికల హామీలలో భాగంగా రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతులను ప్రభుత్వం మోసం చేశారన్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు నియోజకవర్గ పబ్లిక్ సిటీ అధ్యక్షులు సికిందర్ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సోషల్ మీడియా అధ్యక్షులు నాగరాజు, ఉపాధ్యక్షుడైన అశ్వత నారాయణ, పంచాయతీ అధ్యక్షుడు మంజునాథ్, వాలంటీర్ బాబు, పంచాయతీ యూత్ అధ్యక్షుడు ప్రేమ నాథ్, చౌడప్ప. పంచాయతీ విద్యార్థి అధ్యక్షుడు శశి, నాగభూషణ.,రవి,అనిల్, దివాకర్, సంపత్ కుమార్, శ్రీధర్, కెంపన్న నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## 17వ ఇషా గ్రామోత్సవం.. క్రీడా స్ఫూర్తిని పెంపొందించే విధంగా ఉంది

**- పిటిసి ఏఎస్పి మల్లికార్జున వర్మ, సిఐ ప్రతాప్ రెడ్డి**

**- ఆటల ద్వారా యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవడమే కాకుండా స్నేహపూర్వక వాతావరణంలో పోటీ తత్వం సామాజిక చైతన్యము అలవడుతుంది.**

**- ఆకుల రాఘవేంద్ర, దక్షారి స్వామి ఇషా**

[illegible]పురం ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 17వ ఇషా గ్రామోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం పిటిసి ఏఎస్పి మల్లికార్జున వర్మ, సిఐ ప్రతాపరెడ్డి, ఆకుల రాఘవేంద్ర, ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ పద్మశ్రీ హాజరై జ్యోతి, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కొండారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. భారతదేశంలోనే అతిపెద్ద గ్రామీణ క్రీడా ఉత్సవంగా పేరుగాంచిన ఈ వేడుకలో పురుషుల వాలీబాల్ పోటీలు ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ టోర్నమెంట్ లో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 22 జట్లు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ గ్రామాల్లో క్రీడల ద్వారా ఐకమత్యాన్ని, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని, క్రీడా స్ఫూర్తిని, సామాజిక చైతన్యాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అన్నారు. గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడానికి ఈ టోర్నమెంట్ ఒక వేదిక. ఇషా ఫౌండేషన్ సద్గురు మార్గనిర్దేశకంలో ఈ ఫౌండేషన్ ప్రతి ఏడాది ఈ గ్రామోత్సవాన్ని నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా ఇషా ఫౌండేషన్ సభ్యులు, పరిశీలకులు దక్షారి స్వామి మాట్లాడుతూ ఈ క్రీడా పోటీలకు 22 జట్లు రావడం జరిగిందని,



ఫైనల్ పోటీల్లో విజేతలకు మెరిట్ సర్టిఫికెట్స్ తో పాటు 10000,7000,5000, 3000 క్యాష్ ప్రైజ్ ఉందని తెలిపారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన జట్లు రాష్ట్రస్థాయిలో విజయవాడలో జరిగే పోటీల్లో పాల్గొంటారని రాష్ట్రస్థాయిలో గెలుపొందిన వారు సెప్టెంబర్ 21, 22 న కోయంబత్తూర్ ఇషా ఫౌండేషన్ లో నిర్వహించే ఫైనల్ స్థాయి పోటీల్లో గెలుపొందిన వారికి 5లక్షల రూపాయలు, 3 లక్షల రూపాయలు, 1 లక్షల రూపాయలు , 50,000ప్రైజ్ మనీ ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పాల్గొన్న ప్రతీ జట్టును నిర్వాహకులు ప్రోత్సహించారు. కళాశాల ప్రాంగణం క్రీడాభిమానులు, ఆటగాళ్లతో కిక్కిరిసి క్రీడాస్ఫూర్తి నిండిన వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కాలేజ్ పీడీ శ్రీరామ్ , ఇషా వాలంటీర్స్ ఆదిత్య, రవితేజ, హిమకర్, ప్రణీత్, ప్రియాంక, మాలతి, లాస్య ,మణిరామ్, సర్వేశ్వర్ , దివాకర్ , ఎల్లయ్య శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కుటుంబానికి సన్మానం

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ధర్మవరం పట్టు చీరల వ్యాపారస్తుల సంఘము మరియు మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో చేనేత డెవలప్మెంట్ నందు జాతీయ పురస్కారం అందుకున్న జూజారె నాగరాజు కుటుంబ సభ్యులకు ఘనంగా సన్మాన%శీ% చేసి అభినందనలు తెలిపినారు. అనంతరం పట్టు చీరల వ్యాపారస్తుల సంఘము అధ్యక్షులు గిర్రాజు రవి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ చేనేత చరిత్రలోనే మొట్టమొదటి సారిగా ధర్మవరం పట్టణమునకు చెందిన వ్యక్తికి డిజైన్ డెవలప్మెంట్ నందు జాతీయ అవార్డు రావటం మన ధర్మవరం నకు ఏంతో మంచి పేరు వచ్చింది అని, ఈ పురస్కారం కేవలం ఒక వ్యక్తికి మాత్రమే కాకుండా, ధర్మవరం లోని చేనేత కార్మికులందరికి పేరు, ప్రతిష్టలు తెచ్చి పెట్టాయి అని తెలిపినారు. అవార్డు అందుకున్న జూజారె నాగరాజు తోపాటు, భార్య ఉషారాణి కు, తల్లితండ్రులు అయిన లక్ష్మణరావు, అనసూయమ్మ లకు కూడా



శాలువాలతో సత్కరించి, నగదు బహుమతి కింద పదివేలు రూపాయలును అందచేశారు. ఈ కార్యక్రమంలో పట్టు చీరల వ్యాపారస్తుల సంఘము నుంచి పోలా ప్రభాకర్, కలవల మురళిధర్, రంగం అది, గిర్రాజు శశి, కోటం హేమంతకుమార్, నీలూరి శ్రీనివాసులు, బందనాతం శశిదర్, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. మాస్టర్ వీవర్స్ నుంచి సరోదే సురేంద్ర బాబు, రామకృష్ణ, జయప్రకాశ్, భుజంగారావు, ఈశ్వరయ్య, రమేష్, తులసి, మార్కండేయ, జూజారే సురేష్, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి వ్యక్తికి తీవ్ర గాయాలు

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని సున్నంపల్లి క్రాసు సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమా దంలో చౌడేపల్లి గ్రామా నికి చెందిన సోమశే ఖర్ కు ఎడమ కాలు విరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చౌడేపల్లి నుండి మండల కేంద్రమైన ఓడిసి కి ద్విచక్ర వాహనంలో వస్తుం డగా కారు, ద్విచక్ర వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలు అయినట్లు తెలిపారు. అనంతరం 108 ద్వారా కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. మెరుగైన వైద్యం కోసం అనం తపురం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## గుర్తు తెలియని మహిళా మృతదేహం

పరిగి మేజర్ న్యూస్: మండలపరిధిలోని హొన్నంపల్లి చెరువులో సప్లమ్మ దేవాలయం ప్రాంతంలో గుర్తుతెలియని మహిళ మృతదేహ%శీ% లభ్యమయింది ఆదివారం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. మృతురాలికి దాదాపు40నుంచి 45ఏళ్లు ఉంటాయన్నారు.ఒంటిపై బిస్కెట్ కలర్ చీర దానిపైన నల్లని బొట్లు కలిగి ఉండి, నలుపు రంగు గల జాకెట్ ధరించబడి, మట్టి గుంతలో పడి మరణించినది. ఆచూకీ తెలిసినవారు తెలియజేయన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



తాడిపత్రి, మేజర్ న్యూస్:ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్థిక సాయం అందించారు. తాడిపత్రి ఇంజనీరింగ్ కాలేజీ నందు డిప్లమా చదువుతున్న గుంతకల్ మండలము తిమ్మాపురం గ్రామం నివాసి తండ్రిని కోల్పోయిన విద్యార్థిని బిందు తల్లి రాధమ్మ కి 25 వేల రూపాయలుపట్టణంలోని శ్రీ వివేకానంద పాఠశాల ఆవరణంలో రామ గోవిందరెడ్డి ఎంఈఓ 2 చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ ఆర్థిక సాయం హాస్టల్ ఫీజు , పుస్తకముల కొనుగోలు కొరకు అందించినట్లు తెలిపారు.

రామ గోవింద్ రెడ్డి మాట్లాడుతూ సేవా సంస్థ పేదల కొరకు విద్యార్థుల కొరకు సమాజంలోని వివిధ వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని సంస్థ సభ్యుల కృషి ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ అధ్యక్షులు రామాంజనేయులు, గౌరవ అధ్యక్షులు గురప్ప ప్రధాన కార్యదర్శి రామేశ్వర్ రెడ్డి, కన్వీనర్ శ్రీహరి వర్కింగ్ ప్రెసిడెంట్ నార బోయిన శంకర్, ట్రెజరర్ శ్రీ రంగయ్య ఉపాధ్యక్షులు కుమారస్వామి, శ్రీనివాసులు, నాగభూషణరావు చంద్రమోహన్ , రాధమ్మ వారి నలుగురు పిల్లలు పాల్గొన్నారు.

## దివ్యాంగ పింఛన్ల రీవెరిఫికేషన్ ఆపాలి

### – నేడు కలెక్టరేట్ ముట్టడికి దివ్యాంగులందరూ తరలి రండి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : బోగస్ పింఛన్ల పేరుతో.. దివ్యాంగ పింఛన్ల రీ వెరిఫికేషన్ ప్రక్రియను ప్రభుత్వం విరమించుకోవాలని... దివ్యాంగులు అందరికీ యధావిధిగా పింఛన్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ నేడు ( సోమవారం) విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో దివ్యాంగులతో కలిసి జిల్లా కలెక్టరేట్ ముట్టడిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న పేర్కొన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలో లిటిల్ ఫ్లవర్ స్కూలులో వీహెచ్పీఎస్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు జానకి రామయ్య అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ
గత 20 సంవత్సరాల కాలం నుండి వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాల ఫలితాలతో ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి పెన్షన్ పెంపు సాధించుకోవడం జరిగిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వం రీవెరిఫికేషన్ పేరుతో వికలాంగుల పెన్షన్లు తీసివేయడం సమంజసం కాదని, ప్రభుత్వంతో తాడో పేడో తేల్చుకునే దానికి వికలాంగులు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ముట్టడికి వికలాంగులు భారీ ఎత్తున తరలిరావాలని వికలాంగుల పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో ఎంఆర్పిఎస్ ఉమ్మడి జిల్లాలలో అధ్యక్షులు డాక్టర్ సామ్రాట్ మధు ,ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, విహెచ్పీస్ మహిళ అధ్యక్షురాలు జయమ్మ, వీహెచ్పీపీస్ నాయకురాలు పద్మ ,ఎమ్మార్పీఎస్ మహిళ అధ్యక్షురాలు స్వతంత్ర కుమారి, విహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరు రంగనాథ్, వీహెచ్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బ్రహ్మసముద్రము తిప్పేస్వామి, గారెలదిన్నె మండల అధ్యక్షుడు అనంతపురం నగర అధ్యక్ష అధ్యక్షులు కార్యదర్శి శ్రీనివాసులు నాగభూషణం, విహెచ్పిఎస్ నాయకులు వెంకటేష్ గజేంద్ర, వీరారెడ్డి, అక్కులప్ప, శివయ్య ,లక్ష్మీపతి, రవి ,తదితరులు పాల్గొన్నారు.




## డీఎస్సీలో ప్రతిభ చాటిన ధర్మవరం అభ్యర్థులు

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ పరీక్షా ఫలితాలలో ధర్మవరం పట్టణానికి చెందిన దివ్యశ్రీ, సాయికుమార్ తమ ప్రతిభను చాటారు. జిల్లా స్థాయిలో వీరు ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. ఇందులో భాగంగా పట్టణంలోని కేశవ నగర్ కు చెందిన చేనేత కార్మికుడు అయిన చింతా పరమేశ్వర్ చింతా పద్మావతి దంపతుల యొక్క కుమార్తె దివ్యశ్రీ డీఎస్సీ ఎస్జీటీ పరీక్షా ఫలితాలలో 92.79 మార్కులు సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచారు. దివ్యశ్రీ పదో తరగతి ఇంటర్మీడియట్ ను ధర్మారంలో చదువుకొని, టిటిసిను బుక్కపట్నం డైట్ కళాశాలలో చదివారు. తదుపరి ఓపెన్ డిగ్రీ, బిఈడి కూడా చేశారు. చదువు మీద ఆసక్తితో దివ్య శ్రీ ఇంతటి విజయాన్ని సాధించింది. జిల్లాలో ప్రథమ స్థానం సాధించడంతో కుటుంబ సభ్యుల ఆనందానికి హద్దులు లేకుండా పోయాయి. ఈ తీపి వార్తతో కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ మిఠాయిని తినిపించారు. అదేవిధంగా పట్టణంలోని





వైయస్సార్ కాలనీకి చెందిన చేనేత కుటుంబానికి చెందిన సంగప్ప ఈశ్వరమ్మ దంపతుల కుమారుడు సాయి కుమార్ కూడా డీఎస్సీ పరీక్ష ఫలితాలలో 92.70 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచారు. సాయికుమార్ పదో తరగతి ఇంటర్మీడియట్ ధర్మవరంలో పూర్తి చేసి, బుక్కపట్నంలో డైట్ కళాశాలలో టిటిసి పూర్తి చేయడం జరిగింది. దీంతో తల్లిదండ్రులు తమ కుమారుడు సాధించిన విజయానికి స్వీట్లు తినిపించి తమ ఆనందాన్ని పంచుకున్నారు. చదువును సాధించడంలో పేదరికాన్ని అతి కష్టంతో సాధించి, రుజువు చేశారు దివ్యశ్రీ, సాయికుమార్. పేదరికానికి చదువు అడ్డం కాదని, శ్రమ, పట్టుదల, అకుంఠిత దీక్ష, తపన లాంటివి ఉండడం వల్లనే ఈ ఇద్దరు అభ్యర్థులు జిల్లాకే ఆణిముత్యాలుగా నిలిచారు. ధర్మవరం ప్రజలు కూడా ఈ అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే మా ధ్యేయం

### – యువర్స్ ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే మా ధ్యేయం అని యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం, కోశాధికారి వంకదారి మోహన్, క్యాంపు చైర్మన్ ఖలీల్ రెహ్మాన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని స్వాతి క్లినిక్ లో సెప్టెంబర్ ఏడవ తేదీ ఆదివారం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) నిర్వహించబడే ఉచిత ఐఓఎల్ కంటి వైద్య శిబిరం యొక్క కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కంటి వైద్య శిబిరం యువర్స్ ఫౌండేషన్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ - శ్రీ సత్య సాయి జిల్లా, నేత్ర జ్యోతి కంటి ఆసుపత్రి- బెంగళూరు వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత 30 సంవత్సరాల నుండి వేల మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించి, నేత్ర జ్యోతి కంటి ఆసుపత్రి వారు ధర్మవరం శిబిరం పెట్టడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఈ శిబిరం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా కంటి శుక్లములు ఉన్న వారిని పరీక్షించి ఉచితంగా ఐఓఎల్ ఆపరేషన్ నిర్వహిస్తామని తెలిపారు. శిబిరంలో పాల్గొన్న వారందరికీ కంటి పరీక్షలు నిర్వహించి, కంటి ఆపరేషన్లకు ఎంపికైన వారికి బెంగళూరులో పూర్తిగా ఉచిత ఆపరేషన్, ఉచిత ప్రయాణ ము, ఉచితంగా అద్దాలను కూడా పంపిణీ చేయబడునని తెలిపారు. బిపి,



షుగర్, గుండె జబ్బులు ఉన్నవారు ప్రస్తుతం వాడుతున్న మందులు డాక్టర్ రిపోర్టు తీసుకొని రావాలని తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు సీకే. శ్రీరాములు జ్ఞాపకార్థం వీరి కుటుంబ సభ్యులు వ్యవహరించడం జరుగుతున్నదని తెలిపారు. ఈ శిబిరానికి వచ్చువారు ఆధార్ కార్డ్, ఓటర్ ఐడి, రేషన్ కార్డ్ జిరాక్సులు, ఫోన్ నెంబర్ చిరునామాతో రావాల్సి ఉంటుందని తెలిపారు. కావున ఈ చక్కటి అవకాశాన్ని పట్టణంలోని, గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజలు సద్వినియోగం చేసుకొని కంటి వెలుగును ప్రసాదించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్వో రాధాకృష్ణ, చాంద్ బాషా, డాక్టర్. సుబ్బారావు, పోలా ప్రభాకర్, ఓ వి ప్రసాద్, కోటేశ్వరరావు, గర్రె రమేష్ బాబు, బండి నాగేంద్ర, దాత సికె రామాంజనేయులు పాల్గొన్నారు.

## వైకాపా బలోపేతంపై దృష్టి సారించండి

అమరాపురం మేజర్ న్యూస్ : మండలంలో 11 పంచాయతీల్లో వైకాపా పార్టీ నాయకులు, కార్యకర్తలు రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా హ లుకూరు నందు మండల వైకాపా ఇంచార్జ్ సుధీర్ రెడ్డి, రాష్ట్ర వైకాపా బిసి విభాగపు ఉపాధ్యక్షుడు హాలుకూరు కాంతరాజు ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో వైకాపా పార్టీ బలోపేతంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వారు కోరారు. ముఖ్యంగా గ్రామస్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని వివరించాలని వారు కోరారు. నేడు మడకశిరలో జరిగే నియోజకవర్గస్థాయి సమావేశంలో ముఖ్య వైకాపా నాయకులు, రాష్ట్ర స్థాయి నాయకులు విచ్చేస్తున్నందు వల్ల గ్రామస్థాయి కమిటీల్లో ఉన్న సభ్యులు, వైకాపా ముఖ్య నాయకులు హాజరు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ త్రీలోక్నాథ్, నియోజకవర్గ వైకాపాల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉప్పర్లపల్లి శివన్న, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా బసవనపల్లిలో కన్వీనర్ శివకుమార్ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం జరిగింది. ఇందులో సర్పంచ్ నరసింహామూర్తి, ఎంపీటీసీ



నరసింహామూర్తి, మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. వలసలు పంచాయతీ వైకాపా కన్వీనర్ నాగేంద్రప్ప అధ్యక్షతన రచ్చబండ కార్యక్రమం జరుగగా ఇందులో సర్పంచ్ జితేంద్ర, తదితరులు పాల్గొన్నారు. తమ్మడేపల్లి నందు పంచాయతీ కన్వీనర్ సదానంద గౌడ్ అధ్యక్షతన సమావేశం జరగగా ఇందులో ఒక్కలిగ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీర జాతరాయప్ప, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సప్లై కోసం పోరాడుతున్న ఎస్సీ రైతు

## – లేకపోతే ఆత్మహత్య శరణ్యం అంటూబిన్యాయం చేయాలని రైతు విన్నపం



అమరాపురం మేజర్ న్యూస్ ఆగస్టు 24: మండల పరిధిలోని దేవగానపల్లి గ్రామానికి చెందిన ఎస్సీ రైతు హనుమంతరాయ విద్యుత్ సప్లై కోసం రెండేళ్లుగా పోరాటం చేస్తున్నారని ఆయన తనకు న్యాయం జరగలేదని అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి న్యాయం చేయాలని కోరాడు. రైతు తెలిపిన వివరాల ప్రకారం తనకున్న 2.5 ఎకరాల పొలంలో రెండేళ్ల క్రితం బోరు వేశానని విద్యుత్ సప్లై కోసం విద్యుత్ స్తంభాలు మరియు వైరు లాగడానికి తన పొలం పక్కలోనే ఉన్న రైతు అడ్డుపడడం ద్వారా తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన పేర్కొన్నారు. దాదాపు 3 లక్షల రూపాయలు అప్పు చేసి బోరు వేశానని పేర్కొన్నారు. విద్యుత్ సర్వీసు తో పాటు ట్రాన్స్ఫార్మర్ ని కూడా అధికారులు మంజూరు చేశారని అయితే పొలం పక్కలోనే ఉన్న బండే రామేలింగప్ప అనే రైతు తనకు విద్యుత్ సప్లై తీసుకోవడానికి విద్యుత్ స్తంభాలు ద్వారా విద్యుత్ వైరును లాగకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు రైతు పేర్కొన్నాడు. గ్రామస్తులు పంచాయతీ చేసి పొలం గట్టు పైన విద్యుత్ స్తంభాలను గత రెండు రోజుల క్రితం నాటినామని, ప్రస్తుతం వైరు లాగడానికి అభ్యంతరం తెలియజేస్తూ నాకు తీవ్ర అన్యాయం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు సంవత్సరాలుగా తాను విద్యుత్ సప్లై కోసం పోరాటం చేస్తున్నానని అడ్డు పడుతున్న రైతు నుండి తనకు న్యాయం చేసి విద్యుత్తు వైరు లాగే విధంగా కృషి చేయాలని అధికారులను కోరారు. సదరు రైతు విద్యుత్ వైర్ లాగడానికి అభ్యంతరం తెలియజేస్తే మాత్రం ఆత్మహత్య శరణ్యమని ప్రస్తుతం బోరువెయ్యడానికి తీసుకున్న అప్పు, వడ్డీ కూడా చెల్లించలేని దీనస్థితిలో ఉన్నానని నాకిక ఆత్మహత్య శరణ్యం అంటూ బాగోదేగానికి లోనై ఆవేదనతో ఆయన తెలియజేయడం జరిగింది. అధికారులు దీనిపై స్పందించి తనకు న్యాయం చేయాలని వేడుకుంటున్నాడు.

# సెక్యూరిటీ గార్డులకు నెలల తరబడి వేతనాలు అందకపోతే ఎలా బతకాలి?

## – అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సెక్యూరిటీ గార్డుల జీతాల కోసం ఎదురుచూపులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు మూడు నెలలుగా వేతనాలు అందక... కుటుంబ పోషణ భారమై ఇబ్బందులు పడుతున్నారు. సెక్యూరిటీ గార్డులందరూ సేవా సుప్రీమ్ ఏజెన్సీ కింద పని చేస్తున్నారు. ప్రతినెల వేతనాలు ఇవ్వాల్సిన ఏజెన్సీ నిర్వాహకులు... ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయలేదని సాకు చెబుతూ... సెక్యూరిటీ గార్డులను నెల నెల జీతాలు ఇవ్వకుండా ఇబ్బందులు గురిచేస్తుంది. ఫలితంగా సెక్యూరిటీ గార్డులు కుటుంబ పోషణ భారమై... రోజు పాఠశాలకు వెళ్లేందుకు చార్జీలకు డబ్బులు లేక అప్పుల పాలవుతున్నారు. ఈ విషయాలన్నీ తెలిసిన గురుకుల పాఠశాల ఉన్నతాధికారులు ఏజెన్సీ నిర్వాహకులతో మాట్లాడి వేతనాలు మంజూరు చేయించడంలో విఫలమవుతున్నారు. అయితే ఏజెన్సీ నిర్వాకులు ప్రభుత్వం నుంచి ఒక్కో సెక్యూరిటీ గార్డుకు రూ.15,000 ఇస్తుంటే... ఏజెన్సీ నిర్వాహకులు మాత్రం రూ. 8000 నుంచి రూ.10,000 లోపు మాత్రమే ఇస్తూ.. వారి శ్రమను దోచుకుంటున్నాయి. కనీసం సెక్యూరిటీ గార్డులకు యూనిఫామ్, షూస్, రాత్రి వేళల్లో టార్చ్ లైట్లు కూడా ఏజెన్సీ నిర్వాహకులు అందించడం లేదు. ఈఎస్ఐ, ఈపీఎఫ్ సొమ్ము కూడా సెక్యూరిటీ గార్డులకు సక్రమంగా అమలు చేయడం లేదని సేవా సుప్రీం ఏజెన్సీ నిర్వాహకులపై ఫిర్యాదులు వెలువెత్తుతున్నాయి. జిల్లా కలెక్టర్ , రాష్ట్ర అంబేద్కర్ గురుకుల పాఠశాల అధికారులు వెంటనే స్పందించి అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పనిచేసే సెక్యూరిటీ గార్డుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.

# విద్య ప్రదాత పత్తి చలపతి..

## శ్రద్ధాంజలి కార్యక్రమంలో సేవలను కొనయాడిన వక్తలు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : పత్తి చలపతి ఉమ్మడి అనంతపురం జిల్లాలో విద్యాసంస్థలను స్థాపించి విద్యా ప్రదాతగా ఎందరో జీవితాలలో వెలుగులు నింపారని పలువురు వక్తలు కొనియాడారు. జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ తల్లిదండ్రులు పత్తి సరోజమ్మ, పత్తి చలపతి శ్రద్ధాంజలి కార్యక్రమాన్ని ఆదివారం అనంతపురం హౌసింగ్ బోర్డ్ కాలనీలోని పత్తి చంద్రశేఖర్ స్వగృహంలో నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, జనసేన నాయకులు, ప్రజా సంఘాల నేతలు, విద్యాసంస్థల కరస్పాండెంట్లు పత్తి కుటుంబ బంధుమిత్ర శ్రేయోభిలాషులు హాజరై పత్తి సర్వజమ్మ పత్తి చలపతి దంపతులకు పుష్పాంజలి ఘటించారు.



# ఎస్సీ ఎస్టీ ప్రజా సమాఖ్య నూతన కమిటీ ఎన్నిక

తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు టి శ్రీనాథ్ అధ్యక్షతన నూతన కమిటీ ఎన్నిక ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధ్యక్షులుగా వ్యవస్థాపక అధ్యక్షులు మద్దులచెరువు మల్లి రాష్ట్ర సీనియర్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన సింగనమల తాడిపత్రి కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. నియోజకవర్గ కమిటీల్లో భాగంగా నియోజకవర్గ ఇన్చార్జిగా జే నారాయణ, పి నాగార్జున నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా, తాడపత్రి మండల అధ్యక్షులుగా బి సోమన్న, నగర అధ్యక్షులుగా జే.పీరయ్యను, తాడపత్రి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా గురు ప్రసాద్ ను, కార్యదర్శిక రంగా, ఉపాధ్యక్షులుగా ప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా ఆంజనేయులు, మండల కార్యదర్శి శివ రంగన్న, తాడపత్రి మండల యువసేన అధ్యక్షుడు మహేంద్ర, తాడపత్రి నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు అడివన్న, సింగనమల నియోజకవర్గం సంబంధించి, పుట్లూరు మండల అధ్యక్షుడుగా నాగభూషణ,మండల ప్రధాన కార్యదర్శిగా రంగయ్య, మండల ఉపాధ్యక్షులుగా ప్రవీణ్,సైకిల్ రాముడు పుట్లూరు మండల గౌరవ అధ్యక్షులు గా, పుట్లూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రంగనాథ్ మండల కార్యవర్గ సభ్యుడు పెద్దిరాజు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నుకోబడిన వారందరికి ఎస్సీ ఎస్టీ ప్రజాసమాఖ్య శుభాకాంక్షలు తెలియజేయడం



జరిగింది. వ్యవస్థాపక అధ్యక్షులు మద్దులచెరువు మల్లి మాట్లాడుతూ తాడపత్రి నియోజకవర్గంలో ఎక్కువ శాతం దినసరి కూలీలుగా ఎస్సీ ఎస్టీలే ఉన్నారని వారు ఉండడానికి ఇల్లు లేక ఇబ్బందులు గురవుతున్నారని ప్రభుత్వం వారు పక్క ఇల్లు నిర్మించి ఇవ్వాలని, అదేవిధంగా దినసరి కూలీల కుటుంబాలను సెక్యూరిటీ కోసం హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలను ప్రభుత్వం వారే చేయించాలని వెనుకబడిన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రభుత్వం ద్వారా అందించి తోడ్పాటు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ప్రజా సమాఖ్య సీనియర్ నాయకులు కల్లూరి ప్రసాద్ బాబు, దిన్నె శరత్ బాబు, మన్నల పెద్దిరాజు, రమేష్, చిరంజీవి, పెద్దన్న,నారాయణ స్వామి, పుల్లయ్య, సాయి, పవన్ కళ్యాణ్, యేసు, తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో జరిగే సంచారబిఅర్ధ సంచార విముక్త దినోత్సవంకు తరలిరండి

తాడిపత్రి, మేజర్ న్యూస్: విజయవాడలోఆగస్ట్ 30 న జరిగే సంచారబిఅర్ధ సంచార విముక్త దినోత్సవం కు తరలిరావాలని బిజెపి నాయకులు పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ తాడిపత్రి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని బేడ బుడగ జంగాల కాలనీలో సంచార జాతుల వారికి ఆదివారం కరపత్రాలు పంపిణీ చేయడం జరిగినది.. ఈ సందర్భంగా బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ అంకాల రెడ్డి మరియు రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పీవి ప్రతాఫ్ రెడ్డి మాట్లాడుతూ.. సంచార జాతుల కోసం భారతీయ జనతా పార్టీ "స్ఫూర్తి" కార్యక్రమం ఆగస్ట్ 30,31 తేదీలన సంచార జాతుల విముక్త జాతుల దినోత్సవం పురస్కరించుకుని సంచార "జాతులం సదాచార వారసులం సంస్కృతుల వారధులం" అనే నినాదంతో భారతీయ జనతా పార్టీ ఈ నెల 30 తేదీన విజయవాడ వెన్యూ ఫంక్షన్ హాల్ వద్ద సంచార సమాజాన్ని స్ఫూర్తిప్రధాతలుగా తెలుపుతూ "స్ఫూర్తి" కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పిలుపుతో రాష్ట్రంలో సంచార కులాల పెద్దలను బిజెపి ఆహ్వానిస్తుంది జాతీయ నాయకులు కేంద్ర మంత్రులు అతిథులుగా పాల్గొనే ఈ కార్యక్రమం ద్వారా సంచార కులాల వృత్తులు కలలు ప్రదర్శించడం శోభయాత్ర నిర్వహించడమే కాకుండా కళాకారులకు ఉద్యమ నాయకులకు అవార్డు గ్రహీతలకు కళాకారులకు సత్కారాలు వుంటాయని రాష్ట్రంలో ఎన్టి డిఎన్టి సంఘాలు కుల సంఘాలు నాయకులు కుల పెద్దల ఆశీస్సులు వారి సహకారంతో భారతీయ జనతా పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా " స్ఫూర్తి " కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని సంచార సమాజం సమస్యలు దీర్ఘకాళిక అంశాలపై కూడా రూట్ మ్యాప్ ప్రకటించుకుంటామని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా



ఉన్న సంచార సమాజం లో వివిధ సంచార సంఘాలు మేధావులు నాయకులు కుల పెద్దలు యువత మహిళలు అందరు "స్ఫూర్తి " కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ ఆహ్వాన కరపత్రికలు అందచేయడం జరిగినది.జిల్లాలో సంచార కులాలను కలసి అందరిని ఆహ్వానిస్తామని సంచార సమాజం ఆత్మగౌరవం చరిత్ర త్యాగం పోరాటపటిమ ఎదుర్కొంటున్న సమస్యలు డిమాండ్లు మిగతా సమాజానికి ప్రభుత్వాలకు మరియు అధికారులకు తెలిసే విధంగా ఒక పెద్ద పండుగలా "విముక్త జాతుల దినోత్సవాన్ని" జరుపుకునేలా స్ఫూర్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి మైదుకూరు ఆంజనేయులు, జిల్లా గ్రంథాలయ కన్వీనర్ గంగాధర్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్రయ్య, చేనేత సెల్ జిల్లా కన్వీనర్ నారాయణ స్వామి,పట్టణ ప్రధాన కార్యదర్శి ఓబుల్ రెడ్డి పట్టణ ఉపాధ్యక్షులు ఈశ్వరయ్య, మైనార్టీ రూరల్ అధ్యక్షులు జమాల్ వలి, చంద్ర పాల్గొన్నారు.